జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | శుక్రవారం 2 అక్టోబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :259 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## రాయలసీమ దశ మార్చేలా
# గ్లోబల్ హార్టికల్చర్ హబ్

- లక్ష కోట్లతో బృహత్ ప్రణాళిక
- రాయలసీమను ఫ్రూట్ బౌల్‌గా మార్చే గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం
- రూ.1 లక్ష కోట్ల భారీ బడ్జెట్‌తో మూడు దశల్లో ప్రాజెక్టు అమలు
- మదనపల్లెలో నిర్మల, చంద్రబాబు, పవన్ చేతుల మీదుగా పనుల ప్రారంభం
- భారత్‌లోనే తొలి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటుకు శంకుస్థాపన
- పది జిల్లాల్లో ఉద్యాన సాగు విస్తరణ.. 9.6 లక్షల మంది రైతులకు లబ్ధి



**అమరావతి**

రాయలసీమ రూపురేఖలను సమూలంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతాన్ని దేశానికే 'ఫ్రూట్ బౌల్'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' ఏర్పాటుకు అంకురార్పణ చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్టు పనులను లాంఛనంగా ప్రారంభించారు. సుమా రు రూ. 1 లక్ష కోట్ల భారీ వ్యయంతో మూడు దశల్లో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 40,352 కోట్లు భరించనుండగా, ప్రైవేటు రంగం నుంచి రూ. 60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా - మిగతా3లో



## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

## 'డొక్కా సీతమ్మ భోజన పథకం'పై
# నిత్యావసర ధరల ప్రభావం

- వేలాది విద్యార్థులకు అవస్థలు
- డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను నిత్యావసర ధరల పెరుగుదల ప్రభావితం చేస్తోంది
- సరకుల ధరలు అనూహ్యంగా తరచూ పెరుగుతుండటం పథకం అమలుపై భారం పడుతోంది.



**అమరావతి**

బడి పిల్లల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' నిర్వహణ ప్రస్తుతం కత్తిమీద సాములా మారింది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుండటం, ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పథకం అమలు ప్రశ్నార్థకంగా మారుతోంది. వంటనూనె, కందిపప్పు, గ్యాస్, ఉల్లిపాయలు, కూరగాయల ధరలు అనూహ్యంగా పెరుగుతుండటంతో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించడం నిర్వాహకులకు అసాధ్యంగా మారుతోంది. - మిగతా3లో

## సీఈసీ రాజీనామా చేయాల్సిందే

- లేదంటే జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనలు: దీప్శే వార్నింగ్
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను చేయాలని సీజేపీ డిమాండ్
- లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరిక
- అక్టోబర్ 2 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు





## ఫారం- 6లో మార్పులకు ఎవరు ఆదేశించారు

- ఈసీపై రాహుల్ గాంధీ ప్రశ్నలు
- ఈసీపై మరోసారి రాహుల్ ప్రశ్నల వర్షం
- ఫారం- 6లో మార్పులు చేయాలని టీసీఎస్‌ను ఎవరు ఆదేశించారన్న రాహుల్
- దానిపై టీసీఎస్‌లో ఎవరు సంతకం చేశారని నిలదీసిన కాంగ్రెస్ అగ్రనేత



## కెప్టెన్ మచ్చర్‌ను చూసి భారతదేశం గర్విస్తోంది

- 174 మంది ప్రాణాలు కాపాడిన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు
- తీవ్రంగా గాయపడినా ప్రయాణికుల ప్రాణాల కోసం పోరాడిన పైలట్
- విమానాన్ని దారి మళ్లించి సౌదీ అరేబియాలో సురక్షితంగా ల్యాండింగ్
- పైలట్ ధైర్యాన్ని ప్రశంసించిన ట్రంప్

## నెల రోజుల్లో డీఎస్సీ 2.0



- అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు
- నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం
- పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్చ్' పకడ్బందీగా అమలు
- యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- స్కూల్ డ్రాపౌట్ల నివారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్'
- విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్ఠాత్మక గ్రంథాలయం

## డ్వాక్రా రుణంతో
# వ్యాపారం

- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం
- స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు లేకుండా గొడ్డలి పార్టీ అడ్డుకుంటోంది
- పేదలకు న్యాయం చేయాలన్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం
- రేపల్లెలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- డ్వాక్రా రుణంతో కిరాణా వ్యాపారం.. వాట్సాప్‌తో ఆర్డర్ల స్వీకరణ




**రేపల్లె**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన జీవోను హైకోర్టు కొట్టివేయడంతో న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వెళ్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో పేదల సేవలో భాగంగా సీఎం చంద్రబాబు గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ తీసుకువచ్చాను. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక దానిని 24 శాతానికి తగ్గించింది. దీంతో 16,800 మంది పదవులు పోయాయి. ఇప్పుడు మళ్లీ - మిగతా3లో

## మరో 15 రోజుల్లో ఈశాన్య రుతుపవనాలు రాక

- 'ఎల్ నినో' ఎఫెక్ట్ ఎప్పటి వరకు ఉంటుందంటే?
- భారత వాతావరణ శాఖ కీలక ప్రకటన
- అక్టోబరు 15 నుంచి 21 మధ్య దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు వచ్చే ఛాన్స్ ఉందని వెల్లడి
- మరో కొద్ది రోజుల్లో నైరుతి రుతుపవనాలు ముగియనున్నాయన్న ఐఎండీ



# ఆసరా కోల్పోయిన మహిళలకు ప్రభుత్వం అండ!





## బొజ్జిగుప్పలో నూతన స్పౌజ్ పింఛన్ల పంపిణీ
## హామీల అమలులో కూటమి ప్రభుత్వం ముందంజ
## టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్ వెల్లడి

**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** భర్తను కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలకు కూటమి ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ రూపంలో కొండంత అండగా నిలుస్తోందని టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్, ఐటీడీపీ మండల అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్, ఎటపాక మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎటపాక మండల పరిధిలోని బొజ్జిగుప్ప గ్రామంలో గురువారం నూతన స్పౌజ్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు నాయకులు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి భాస్కర్ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా క్షేత్రస్థాయికి చేరుస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజామోద నిర్ణయంతో బొజ్జిగుప్ప గ్రామంలో నూతన స్పౌజ్ 'ఎన్టీఆర్ భరోసా' కింద ఒక్కొక్కరికి నెలకు రూ.4,000 చొప్పున అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధులు, వితంతువులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే తలసేమియా, కిడ్నీ బాధితులకు రూ.10,000 పింఛన్ అందిస్తూ ప్రజా సంక్షేమ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుగోజు మురళి, పంచాయతీ సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామ ప్రముఖులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లియాపి 1964 ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం







లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అసోసియేషన్ 60వ ఆవిర్భాగ సందర్భంగా గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా కడప డివిజనల్ మేనేజర్ ఎం. వి. కే .ఎస్ దుర్గాప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ బి వెంకటేశ్వర్ రెడ్డి, సేల్స్ మేనేజర్ ఎస్ ఫయాజ్ మహమ్మద్, సాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ కే రమణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డివిజన్ మేనేజర్ దుర్గాప్రసాద్ కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు, లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్యులు డాక్టర్ దినేష్ బృందం ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లకు, ఉద్యోగస్తులకు, పాలసీదారులకు ఉచిత కంటి వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజనల్ మేనేజర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ లియాపి 1964 ఏర్పడి 60 వ సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని అన్నారు. అదేవిధంగా ఏజెంట్లకు రావలసిన బీమా, ఆరోగ్య బీమా వాటి పైన రాజులేని పోరాటం చేస్తుందని అన్నారు, అదేవిధంగా ప్రతి ఒక్కరూ జీవిత బీమా చేసుకోవాలని ఆయన అన్నారు. జీవన్ ఆనంద్, జీవన్ లాబ్, ఎండోమెంట్, జీవన్ లక్ష్య, జీవన్ రక్ష. చిల్డ్రన్స్ మనీ బ్యాక్, ప్లాటినం, తదితర పాలసీలు చేసుకొని పొదుపు చేసుకోవాలని కోరారు, ప్రతి ఒక్కరికి బీమా కల్పించడమే జీవిత బీమా లక్ష్యం అని అన్నారు. కంటి వైద్యులు దినేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేపించుకొని కంటిచూపు మెరుగుపరుచుకోవాలని అన్నారు. కంటికి సంబంధించిన మంచి సలహాలు ఇవ్వడం జరిగింది. అంతకుముందు డీజిల్ మేనేజర్ దుర్గాప్రసాద్ కు, వెంకటేశ్వర్ రెడ్డి కి, ఫయాజ్ అహ్మద్ కు బ్రాంచి సిబ్బంది లియాకు ఏజెంట్లు ఘన స్వాగతం పలికారు. డివిజన్ మేనేజర్ దుర్గాప్రసాద్ కు, డాక్టర్ దినేష్ కు శాల

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న సబ్ కలెక్టర్, సీఆర్పీఎఫ్ అధికారులు





**చింతూరు: అక్టోబర్ 1 ప్రజాజ్యోతి ప్రతినిధి పూసం రాజు** రక్తదాన దినోత్సవం సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సబ్ కలెక్టర్ చిట్టాపూలి నరేంద్ర పాడల్, ఐఏఎస్, సీఆర్పీఎఫ్ 42వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ సంతోష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ అంబు సీజన్, డాక్టర్ స్పందనతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రక్తదానం ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద బాధితులకు, శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులకు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ రక్తం అవసరమైన వారికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతుందని తెలిపారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రక్తం అవసరమైన సమయంలో సకాలంలో అందుబాటులో ఉండేలా స్వచ్ఛంద రక్తదాతలు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు, ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్యుల సూచనల మేరకు రక్తదానానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ అధికారులు, వైద్య సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొని రక్తదాన శిబిరం నిర్వహణలో తమ సహకారం అందించారు.

## జిఎంసి బాలయోగి జయంతి వేడుకల్లో పాల్గొన్న చెముడులంక ఆదర్శ యూత్ సభ్యులు.



**ఆలమూరు అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):** భారత్ లోక్‌సభ తొలి దళిత మాజీ స్పీకర్, కోనసీమ అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత దివంగత గంటి మోహనచంద్ర బాలయోగి 75వ జయంతి వేడుకలను ఆయన తనయుడు, ఎంపీ హరీష్ మాధుర్ గురువారం అమలాపురం లో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలకు, ప్రాంత అభివృద్ధికి బాలయోగి అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ ప్రెసిడెంట్ గుద్రపు ఆదిత్యతో పాటు పలువురు పెద్దలు, యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలయోగి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలయోగి ప్రజలకు చేసిన సేవలను, ఆయన స్ఫూర్తిని ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సభ్యులు స్మరించుకున్నారు. బాలయోగి హయాంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ ఆయన అభిమానులు, ప్రజల కోసం ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సందర్భంగా ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బాలయోగి అభిమానులు, నాయకులు,చెముడులంక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చొప్పెల్లలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద జరిగే శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు పందిరి రాట ముహుర్తం కార్యక్రమంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ సభ్యులు.



**ఆలమూరు అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టే కార్యక్రమాల్లో భాగంగా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి గుడి వద్ద జరిగే శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు పందిరి రాట పాతే కార్యక్రమాన్ని గురువారం ఉత్సవ కమిటీ వారు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ ముసునూరి వెంకన్న బాబు వేద మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం పందిరి రాటను ప్రతిష్ఠించారు. ఈ అక్టోబర్ నెల 11 నుండి 21 వ తేదీ వరకు జరిగే శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి వివిధ అలంకారాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ వారు తెలిపారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను, అనంతరం జరగనున్న అన్నసంతర్పణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, దాతలు సహకరించాలని ఉత్సవ కమిటీ వారు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదా దేవి ఉత్సవ సేవా కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడపల్లి ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ హోదాలో సలాది నాగేశ్వరరావుకు తిరుమలలో శ్రీవారి ప్రత్యేక దర్శనం.




**ఆలమూరు, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):** ప్రముఖుల సిఫార్సు లేఖల ద్వారా తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం సాధారణమే. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులు తదితర ప్రముఖులకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు లభిస్తుంటాయి. అయితే కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ హోదాలో సలాది నాగేశ్వరరావుకు తిరుమలలో ప్రత్యేక దర్శనం లభించడం విశేషంగా నిలిచింది. ఆలమూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా కూడా కొనసాగుతున్న సలాది నాగేశ్వరరావు, తన కుటుంబ సభ్యులతో కలిసి వాడపల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ హోదాలో టీటీడీకి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన పేరుతో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు మంజూరయ్యాయి. కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సలాది నాగేశ్వరరావు, స్వామివారి సేవలో పాల్గొని ఆశీస్సులు పొందారు. అనంతరం తనకు లభించిన ప్రత్యేక దర్శన అనుభవాన్ని స్థానిక విలేకరులతో పంచుకున్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ హోదాకు లభించిన ఈ గుర్తింపు,వాడపల్లి క్షేత్రానికి ఉన్న ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పిందని స్థానికంగా పలువురు పేర్కొంటున్నారు. కోనసీమ తిరుమలగా భక్తుల విశేష ఆదరణ పొందుతున్న వాడపల్లి క్షేత్రానికి చెందిన ట్రస్ట్ బోర్డు సభ్యుడికి తిరుమలలో ప్రత్యేక దర్శనం లభించడం భక్తుల్లోనూ ఆసక్తిని కలిగించింది.

## తుపాకులగూడెంలో డ్రైనేజీ నిర్మించాలని కోరుచూ సూరపురెడ్డి సత్య సమక్షంలో చొప్పెల్ల గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చిన మహిళలు.



**ఆలమూరు, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని తుపాకులగూడెంలో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానిక మహిళలు గ్రామ పంచాయతీ కార్యదర్శి పాలంగి రాజు కి గురువారం వినతిపత్రం అందజేశా రు. జనసేన పార్టీ ఆలమూరు మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య సమక్షంలో పంచాయతీ కార్యదర్శికి వారు ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. తుపాకులగూడెంలో సుమారు 40--50 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని, ప్రస్తుతం సుమారు 50 కుటుంబాలు ఇక్కడ జీవిస్తున్నాయని మహిళలు తెలిపారు. పలమర్తి వెంకట రమణ ఇంటి నుంచి ఆకుల వెంకన్న బాట వరకు సుమారు 286 మీటర్ల మేర సీసీ రోడ్డు ఉన్నప్పటికీ, డ్రైనేజీ సౌకర్యం లేక గత ఏడేళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. వర్షాకాలంలో వర్షపు నీటితో పాటు మురుగునీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వీధి కాలువను తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాడుక నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో దోమల బెడద, దుర్వాసనతో పాటు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. డ్రైనేజీ నిర్మాణం చేపడతారనే ఉద్దేశంతో రోడ్డును ఆనుకుని ఉన్న తమ ఇళ్ల మెట్లు, ప్రహరీ గోడలను పలువురు నివాసులు గత సెప్టెంబర్ నెల 28న స్వచ్ఛందంగా కొంతమేర తొలగించుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న సీసీ రోడ్డు ఎత్తును పెంచి, దానికి ఆనుకుని డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని లేదా పంట బోదిని ఖాళీ చేయించి అందులో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వారు కోరారు. సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించి, తుపాకులగూడెంలో వీలైనంత త్వరగా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని మహిళలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యమే లక్ష్యం.. నులిపురుగుల నిర్మూలనే ధ్యేయం

## గౌరీదేవిపేట పీహెచ్‌సీ పరిధిలో ముమ్మరంగా 'మాప్-అప్ డే'

## అంగన్‌వాడీ, పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

## వైద్యాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దినకర్

**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** పిల్లల సంపూర్ణ ఆరోగ్యం, శారీరక--మానసిక ఎదుగుదలకు నులిపురుగుల నిర్మూలన ఎంతో కీలకమని గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దినకర్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. గురువారం ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నల్లకుంట, గౌరీదేవిపేట, సీతాపురం తదితర పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మాప్-అప్ డేను ముమ్మరంగా నిర్వహించారు. గత విడతలో ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోని పిల్లలు, విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ.. కడుపులో నులిపురుగులు చేరడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడటంతో పాటు పిల్లల శారీరక ఎదుగుదల, ఏకాగ్రత, చదువుపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. నులిపురుగుల నిర్మూలన కోసం ప్రభుత్వం అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలందరూ తప్పనిసరిగా తీసుకునేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. పిల్లలు, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, భోజనానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని అవగాహన కల్పించారు. 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరీదేవిపేట పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# ప్రస్తుతం జరిగేది నిజమేనా?..




**అవుననే అంటున్నాయి నివేదికలు!..**
**మనం వింటున్నది నిజమే?..**
**మనంచూస్తున్నది నిజమే?..**
**అట్ట హాసాలు వద్దు!..**
**పాతరోజులే ముద్దు!..**





**వరరామచంద్రాపురం, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రస్తుతం మనం చూస్తున్నది, మనం వింటున్నది నిజమే? పెళ్లి మండపాలు వెలిగిపోతున్నాయి. దాంపత్య జీవితాలు నలిగిపోతున్నాయి. ఈ సాంప్రదాయం పట్టణాల్లోంచి ఏజెన్సీ పల్లెల్లో సైతం వ్యాప్తి చెందాయి. పాతకాలం నాటి పెళ్లి పీటలు, పెళ్లిపందిర్లు, ఆజ్ఞాపకాలు కనిపించడంలేదు. ఈ రోజుల్లో పెళ్లి వేడుకలకు వెళ్తే పూల అలంకరణలు, రంగురంగుల లైట్లు, పట్టు చీరలు, నగలు, మేకప్, ఫొటో షూట్లు, భారీ విందులు కనిపిస్తున్నాయి. వధూవరులు స్టేజ్ మీద ఉన్నా, "ఇటు చూడండి... అటు తిరగండి... నవ్వండి... చేతులు పట్టుకోండి..." అంటూ ఫొటోగ్రాఫర్ చెప్పినట్టే చేయాలి. ఒక్కోసారి పెళ్లి జరుగుతోందా, సినిమా షూటింగ్ జరుగుతోందా అనిపిస్తుంది. ఇది అవుననే మాటే. స్టేజ్ కింద చర్చలు మరో రకంగా ఉంటాయి. ఎవరి చీర ఎంత? ఎవరి నగలు ఎంత? పెళ్లికి ఎంత ఖర్చయింది? ఎవరి అబ్బాయి అమెరికాలో ఉన్నాడు? కొన్ని విషయాలు తెలిసిమాట్లాడతారు. మరికొన్నింటికి ఊహలు జోడిస్తారు. స్టేజ్ మీద ఒకపెళ్లి జరుగుతుంటే, స్టేజ్ కింద వందకథలు పుడుతున్నాయి. పెళ్లిని ఘనంగా జరుపుకోవడంలో తప్పులేదు. బంధుమిత్రులతో ఆనందాన్ని పంచుకోవాలి, అందంగా తయారవ్వాలి, గుర్తుండిపోయే ఫొటోలు దిగాలి. కానీ పెళ్లిరోజు ఎలా కనిపించామన్నదాని కంటే, పెళ్లి తర్వాత ఒకరితో ఒకరు ఎలా జీవిస్తున్నామన్నదే ముఖ్యం. లీగల్ కన్సల్టెంట్‌గా, ఫ్యామిలీ కౌన్సెలర్‌గా, గృహహింస, విడాకులకు సంబంధించిన సమస్యలు చూస్తుంటే బాధ కలుగుతుంది. కొన్ని వివాహాల్లో ఏడాది కూడా గడవకముందే, విభేదాలు తీవ్రమవుతున్నాయి. అటువంటి సందర్భాల్లో పెళ్లిఫొటోలు అవసరమైఅడిగితే, పూర్తి ఆల్బమ్ ఇంకా అందలేదని చెప్పేవారూ ఉన్నారు. చివరికి స్నేహితులు తమఫోన్లలో తీసిన ఫొటోలు పంపించాల్సివస్తోంది. జీవితాంతం గుర్తుండాలని తీసిన ఫొటోలు చేతికి రాకముందే, ఆ బంధం వివాదంలోకి వెళ్లడం ఎంత బాధాకరం! ఒక్కసారి ఆలోచించండి మీకేఅర్థమవుతుంది.

**అందుకే ఈమధ్య ఏపెళ్లిలో!...**

అందుకే ఈమధ్య ఏపెళ్లిలో వధూవరులకు అక్షింతలు వేసినా, భగవంతుణ్ణి తలుచుకుని మనస్ఫూర్తిగా ఒకటే కోరుకుంటున్నాను, ఈ ఇద్దరూ జీవితాంతం ఒకరినొకరు గౌరవించుకుంటూ, కష్టసుఖాల్లో తోడుగా నిలవాలని. పెళ్లిఇద్దరు వ్యక్తుల కలయికతో మొదలై, రెండు కుటుంబాల మధ్య బంధాన్నీ ఏర్పరుస్తుంది. ఆ బంధాన్ని నిలబెట్టేది ఖరీదైన అలంకరణ కాదు. ఒకరిమాట మరొకరువినడం, విభేదాలు వచ్చినప్పుడు గౌరవంగా మాట్లాడుకోవడం, తప్పుజరిగితే సరిదిద్దుకోవడం, కష్టకాలంలో ఒకరికొకరు అండగా ఉండడం---ఇవే దాంపత్య జీవితానికి అసలైన బలం. పూల అలంకరణలు తొలగిపోతాయి. మేకప్ తుడిచిపోతుంది. లైట్లు ఆరిపోతాయి. ఫొటోలు ఆల్బమ్‌లో మిగులుతాయి. కానీ భార్యాభర్తల మధ్యప్రేమ, గౌరవం, నమ్మకం నిలిస్తేనే ఆపెళ్లి జీవితాంతం వెలుగుతుంది. పెళ్లి మండపాన్ని ఎంతఅందంగా అలంకరించినా! కలిసి జీవించబోయే రెండు హృదయాలను ప్రేమతో సిద్ధం చేసుకోకపోతే ఆవెలుగు నిలవదు. మండపం ఒక్కరోజు వెలిగితే సరిపోదు, దాంపత్య జీవితం జీవితాంతం వెలగాలి.

**అట్టహాసాలకుపోయి కష్టాలు కొనితెచ్చుకొంటున్నారు!...**

అట్టహాసాలకుపోయి కష్టాలు కొనితెచ్చుకొంటున్నారు. ఖర్చులు పెరుగుతాయి. అప్పులు మిగులుతాయి. ఆడంబరాలు వద్దు, ఒకరిని మరొకరు అర్థం చేసుకొని జీవితాంతం కలిసి జీవించే బంధమే నిజమైన వివాహబంధం. సమాజంలో పోకడలను గౌరవిద్దాం, కానీ ఉన్నదాంట్లో సర్దుకుపోదాం.

# చెముడులంకలో లైన్ మాన్‌ను నియమించాలని విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం ఇచ్చిన నాయకులు



**ఆలమూరు, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి లైన్ మాన్‌ను నియమించాలని కోరుతూ గ్రామ నాయకులు బుధవారం కొత్తపేట డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో డీఈ, అసిస్టెంట్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లకు వినతిపత్రం అందజేశారు. చొప్పెల్ల సొసైటీ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, చెముడులంక మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం ఆధ్వర్యంలో నాయకులు అధికారులను కలిసి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వారికి వివరించారు. గ్రామంలో ప్రత్యేకంగా లైన్ మాన్ లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు సకాలంలో మరమ్మతులు చేపట్టేందుకు లైన్ మాన్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా అధిక వర్షాలు, ఈదురు గాలుల సమయంలో విద్యుత్ వైర్లు తెగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ లో సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి సందర్భాల్లో మరమ్మతులు ఆలస్యమై గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. దీంతో రాత్రి వేళల్లో గృహ వినియోగదారులలో వృద్ధులు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో గాలులకు వైర్లు తెగిపడితే ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అత్యవసర సేవల విభాగమైన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చెముడులంక గ్రామానికి లైన్ మాన్‌ను నియమించాలని వినతిపత్రంలో కోరారు. దీనిపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండుమళ్ల రాంబాబు, సిరంగుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జర జాగ్రత్త!..

**ఈ శీతాకాలంలో!..**
**హాట్!..హాట్!..ఫ్రెండ్స్!..**







**వరరామచంద్రాపురం,అక్టోబర్1 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** దేశవ్యాప్తగా నైరుతి రుతుపవనాల కాలం అయిపోయింది. నేటి నుండి శీతాకాలం ప్రారంభం భారత వాతావరణ శాఖ చెప్పకనే చెప్పింది. ఎల్నీనో ప్రభావంతో ఈ శీతాకాలం చాలా హాట్,హాట్,గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అధికారులు అంచనా వేశారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లోనూ చలితీవ్రత తక్కువగా నమోదైయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. అక్టోబర్లో,పగటిఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

**ఈశాన్య రుతుపవనాలు సీజన్లో!..**

ఈశాన్య రుతుపవనాల సీజన్లో దేశంలో అత్యధిక ప్రాంతాల్లో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని,దేశంఅంతటా పొడి వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ దక్షిణ భారతదేశంలోఅక్టోబర్,డిసెంబర్,కాలానికి సాధారణ వర్షపాతం నమోదు కావచ్చునని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. అక్టోబర్, నుండి డిసెంబర్,నెలకారు వరకు దీర్ఘకాలిక సాధారణం వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

## అక్టోబర్ 1 - ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం.




**నంద్యాల అక్టోబర్ =01ప్రజాజ్యోతి** 1953 అక్టోబరు 1న మద్రాసు ప్రెసిడెన్సీ నుండి తెలుగు మాట్లాడే జిల్లాలను వేరు చేస్తూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. స్వతంత్ర భారతదేశంలో భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రంగాలి ప్రసిద్ధి చెందింది. పూర్వ చరిత్ర– బ్రిటీషువారు పరిపాలన సౌలభ్యం కోసం తెలుగు ప్రాంతాలన్నింటిని మద్రాసు ప్రెసిడెన్సీలో కలిపి ఉంచారు. బ్రిటిష్ కాలం నుండే మద్రాసు ప్రెసిడెన్సీలో తెలుగు వారికి తగిన ప్రాతినిధ్యం లేకపోవడంతో 'ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం' కోసం ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. స్వాతంత్ర్యం తర్వాత థార్, జేవిపి కమిటీలు దేశ భద్రత దృష్ట్యా భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజనను వ్యతిరేకించాయి.

**అమరజీవి త్యాగం**

మద్రాసు నుండి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష అనంతరం,1952 డిసెంబర్ 15నలి ప్రాణాలు కోల్పోయారు. ఆయన త్యాగంతో పెద్ద ఎత్తున చెలరేగిన అల్లర్లు, నిరసనలతో కేంద్రం దిగివచ్చి అక్టోబర్ 1, 1953న ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును ప్రకటించింది.

**తొలి రాజధాని – కర్నూలు**

కర్నూలు రాజధానిగా, గుంటూరులో హైకోర్టుతో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైంది.
తొలి ముఖ్యమంత్రి: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులులి
తొలి గవర్నర్: చందూలాల్ మాధవ్‌లాల్ త్రివేది తర్వాత 1956 నవంబరు 1న హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలను (తెలంగాణ) కలిపి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. 2014 జూన్ 2న మళ్లీ విభజన జరిగి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయింది.
జై ఆంధ్ర! జై హింద్!

## శ్రీవారిని కాలినడకన వెళ్లి దర్శనం చేసుకున్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు.



**నంద్యాల :అక్టోబర్=01 ప్రజాజ్యోతి** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఆమె భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి లు గురువారం తెల్లవారుజామున వి ఐ పి బ్రేక్ దర్శనం ద్వారా శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకున్నారు. బుధవారం సాయంత్రం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దంపతులు తిరుపతి చేరుకొని అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమల చేరుకొని గురువారం తెల్లవారుజామున శ్రీవారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భర్త డాక్టర్ శివచరణ్ రెడ్డి తలనీలాలు సమర్పించుకొని వి ఐ పి బ్రేక్ దర్శనం ద్వారా శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామి వారిని దర్శనం చేసుకొని, శ్రీవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## సిరివెళ్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిని మర్యాదపూర్వకంగా కలిశిన సీఐ



**నంద్యాల ఆళ్లగడ్డ:అక్టోబర్ =01 ప్రజాజ్యోతి** ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని సిరివెళ్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలు అందిస్తూ పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగేలా పనిచేయాలని కోరారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేకు తెలిపారు.

## 24 గంటల్లోనే మరణ ధ్రువీకరణ పత్రం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** ప్రజలకు మున్సిపల్ సేవలను వేగంగా, సులభంగా అందించాలనే లక్ష్యంతో బద్వేల్ పురపాలక సంఘం చర్యలు చేపడుతోంది. మున్సిపల్ కమిషనర్ యం. కృష్ణ ఆధ్వర్యంలో గాంధీనగర్ స్వర్ణ వార్డు పరిధిలో మామిడి లక్ష్మీ నరసమ్మ మృతి చెందగా, ఆమె కుమారుడు మామిడి మహేశ్వర్ రెడ్డికి 24 గంటల్లోనే మరణ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో సహకరించిన శానిటరీ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి జి. రమణయ్య, శానిటేషన్ సెక్రటరీ నూనె జగదీశ్వర్ రావు, వార్డు పరిపాలన కార్యదర్శి షేక్ ఖలీల్ బాషాలను కమిషనర్ యం. కృష్ణ అభినందించారు. సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా అందించవచ్చని కమిషనర్ తెలిపారు. మరణ ధ్రువీకరణ పత్రం ప్రభుత్వ, బ్యాంకింగ్, బీమా, ఆస్తి తదితర అధికారిక అవసరాలకు కీలకమైన పత్రమని పేర్కొన్నారు. మరణం సంభవించిన వెంటనే సంబంధిత వివరాలను మున్సిపల్ అధికారులకు తెలియజేసి, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా మున్సిపల్ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు.

## విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించేందుకే ఓపెన్ డే, ఓరియంటేషన్: ప్రిన్సిపల్ లక్ష్మయ్య



**గుంతకల్లు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):** పాఠశాల విద్యార్థు లకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించేందుకే ఓపెన్ డే మరియు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య తెలిపారు. ఓపెన్ డే మరియు ఓరియంటేషన్ లో భాగంగా వజ్రకరూరు ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థు లు తమ అధ్యాపకులతో కలిసి గురువారం గుంతకల్లు పట్టణంలోని ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలోని వివిధ విభాగాలను సందర్శించి, ఆయా విభాగాల అధ్యాప కులు మరియు విద్యార్థుల తో మమేకమై విద్యా కార్యక్రమాలు, కోర్సులు, బోధనా విధానాలు, ప్రయోగ శాలలు, గ్రంథాలయం, విద్యార్థులకు అందుబాటు లో ఉన్న ఇతర సౌకర్యాల గురించి వివరాలు తెలుసు కున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎ.లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ మరియు అధ్యాపకులు విద్యార్థులకు డిగ్రీ విద్య ప్రాధాన్యత, వివిధ కోర్సుల్లో ఉన్నత విద్యా అవకాశాలు, కెరీర్ అవకాశాలు మరియు భవిష్యత్ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థు లు వివిధ విభాగాలను ఆసక్తిగా పరిశీలించి, అధ్యాపకులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు కళాశాలలోని విద్యా వాతావరణం, మౌలిక సదుపాయాలు మరియు అందుబాటులో ఉన్న కోర్సుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఉన్నత విద్యపై స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు, తమ భవిష్యత్ విద్యా ఎంపికలపై నిర్ణయం తీసుకోవడానికి ఉపయోగక రంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ వజ్రకరూరు అధ్యాపకులు, విద్యార్థులతో పాటు ఎస్.కె.పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకు లు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి గుంతకల్లు మండల అధ్యక్షుడు గంతల మల్లికార్జున ఎంపిక

జాతీయ వైస్ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు
బి ఎస్.కృష్ణారెడ్డికి ఘనమైన సన్మానం



**గుంతకల్లు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణ ము నందు నేషనల్ వైస్ చైర్మన్ అండ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా.బి ఎస్ కృష్ణారెడ్డి కార్యాలయం నందు, గుంతకల్లు మండల అధ్యక్షుడిగా గంతుల మల్లికార్జున ను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డా. బి. యస్.కృష్ణ రెడ్డి ని ఘనంగా సన్మానించ డం జరిగింది. అనంతరం మల్లికార్జున మిత్రులు, శ్రేయోభిలాషులు, కసాపురం నెట్టికంట ఆంజనేయస్వామి పూజారులు గుంతకల్లు మండల అధ్యక్షుడు అయినటువంటి మల్లికార్జున ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ఇచ్చిన పౌర హక్కులను ప్రతి అధికారి వాటిని బాధ్యతగా నిర్వర్తించాలని, మానవ హక్కులకు భంగం కలిగినట్లయితే, ఏ అధికారైతే మానవ హక్కుల ఉల్లంఘన పాల్పడ్డారో అధికారి బాధ్యత వహించవలసిన అవసరం ఉంటుందని, సామాజిక అసమానతలు ఉండరాద ని, పేద వర్గాలకు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి అండగా ఉంటుంద ని, ఇప్పటినుండి మండలంలో మండల అధ్యక్షునిగా, బాధ్యతలు నిర్వర్తించి, పేద ప్రజలకు అండగా నిలబడాలని ఈ సందర్భంగా వైస్ చైర్మన్ బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, తనకు ఏ బాధ్యతను ఇచ్చారో, తూచా తప్ప కుండా నా బాధ్యత నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, రాయల సీమ జోనల్ అధ్యక్షులు గుమ్మనూరు నాగార్జున, మురళి, కసాపురం ఆంజనేయ స్వామి పూజారులు చక్రి స్వామి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి
పోలూరు గ్రామంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ
సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని స్పష్టీకరణ

**నంద్యాల అక్టోబర్ 01:ప్రజాజ్యోతి** ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నాడు ప్రజా సమస్యల వినతుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, రైతులు తమ సమస్యలపై సమర్పించిన వినతిపత్రాలను (అర్జీలను) వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత మరియు సామూహిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించను న్నట్లు తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు



ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీవాణి ఎంపీడీవో సుగుణ శ్రీ, పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి హుస్సేన్ బాషా, అలీ అక్బర్ ఖాదర్ బాషా, రాజా రెడ్డి అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవ వధువులకు పెళ్లి కానుక పంపిణీ

బిసి రాజారెడ్డి
కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం నవ వధువులకు పెళ్లి కానుక
2022 లో ప్రారంభమైన పెళ్లి కానుక పంపిణీ
ప్రతి ఏటా వందల మందికి పెళ్లి కానుకలు అందజేత
కుల మతాలకు అతీతంగా అందరికీ పెళ్లి కానుకను
: బిసి రాజారెడ్డి

**బనగానపల్లె:అక్టోబర్=01 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన నవ వధువుల కోసం ఉచితంగా పెళ్లి కానుక పంపిణీ చేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితి సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి తెలిపారు. ఈమేరకు గురువారం బనగానపల్లె మండలం మీరాపురంగ్రామానికి చెందిన ముల్లా కీ.శే. షేక్ మస్తాన్ షా , మాబ్బి దంపతుల కుమార్తె, ముల్లా బాబా ఫక్రుద్దీన్ ఫకృబి దంపతుల కుమార్తెల వివాహం సందర్భంగా వారికి పెళ్లి కానుకలను అందజేశారు. ఈసందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... తన తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం నియోజకవర్గం లోని ఆయా గ్రామాల్లో వివాహం చేసుకోబోయే నూతన వధువులకు ఉచితంగా పెళ్లి కానుక అందజేయడం జరుగుతుందన్నారు. 2022 నుంచి ఈ పెళ్లి కానుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రతి ఏటా వందల మంది నవ వధువులకు పెళ్లి కానుకలు అందజేస్తున్నామన్నారు. పెళ్లి కానుకలో రూ.4 వేలు విలువ చేసే ప్రముఖ రేమాండ్, అరవింద్ కంపెనీలకు చెందిన పెళ్లి కుమారుడి సర్ట్, పాయింటు, పెళ్లి కుమార్తెకు ధర్మవరం చీరె ఉంటాయన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఈ పెళ్లి కానుక అందజేస్తున్నట్లు బిసి రాజారెడ్డి తెలిపారు. వధువు తరపున పెళ్లి కార్డు తీసుకొని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్ళికానుకను అందజేస్తామన్నారు.



నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల సంజామల, కొలిమిగుండ్ల అవుకు మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిసి రాజా రెడ్డి కోరారు.

# శిరివెళ్ల నూతన సీఐగా ఎనమల ప్రవీణ్ కుమార్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత..
ప్రజలకు అందుబాటులో ఉంటా:
సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**నంద్యాల ఆళ్లగడ్డ:అక్టోబర్=01 ప్రజాజ్యోతి శిరివెళ్ల :**-నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా ఎనమల ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన పత్తికొండలో సీఐగా,మహానంది--కర్నూలు ప్రాంతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన అనుభవంతో శిరివెళ్ల సీఐగా బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పోలీసు సిబ్బందితో సమావేశమై శిరివెళ్ల సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, పెండింగ్ కేసులు,నేరాల నియంత్రణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..**




ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని,సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి,



మహిళలు మరియు బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు,పోలీసుల మధ్య సమన్వయంతో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.అనంతరం సీఐని పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలూరులో ఘనంగా 'పల్లె పండుగ 3.0' - సీసీ రోడ్ల శంకుస్థాపన, మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల (పోలూరు) అక్టోబర్ 01:ప్రజాజ్యోతి** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) సంయుక్త ఆధ్వర్యంలో 'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు.

**మినీ గోకులం షెడ్ల ప్రారంభం:** 'వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గార్ అజీవికా మిషన్ గ్రామీణ్' (వీబీ – జిఆర్ఏఎం జి ) పథకంలో భాగంగా గ్రామంలో నిర్మించిన మినీ గోకులం షెడ్లను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. పాడి రైతుల సంక్షేమానికి, పశువుల సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. నూతన సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన: గ్రామంలో అంతర్గత రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు మంత్రి ఫరూక్ శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, ప్రతి గ్రామాన్ని స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నాణ్యతతో కూడిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి హుస్సేన్ బాషా, అలీ అక్బర్ ఖాదర్ బాషా, రాజా రెడ్డి అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు, సచివాలయ సిబ్బంది , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న మాంసం దుకాణాలు బంద్!




**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2వ తేదీన పట్టణంలో మాంసాహార విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని గొల్లప్రోలు పురపాలక సంఘం కమిషనర్ దివిజ సంపతి ఆదేశాలు జారీ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణ పరిధిలో ఎలాంటి మాంసాహార పదార్థాల అమ్మకాలు జరగకుండా నిషేధం విధిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ నిబంధనల ప్రకారం పట్టణంలోని మటన్, చికెన్, చేపల వ్యాపారస్తులు అక్టోబర్ 2న తమ దుకాణాలను పూర్తిగా మూసివేయాల్సి ఉంటుంది. కేవలం దుకాణాలే కాకుండా, స్థానిక హోటళ్లు, రెస్టారెంట్లలో కూడా ఆ రోజున మాంసాహార వంటకాల విక్రయాలను నిలిపివేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఎవరైనా మాంస విక్రయాలు జరిపితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణంలోని మాంసం, చికెన్, చేపల వ్యాపారులు, హోటల్ నిర్వాహకులు ఈ విషయాన్ని గమనించి పురపాలకసంఘం ఆదేశాలకు సహకరించాలని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక



**నంద్యాల గోస్పాడు: అక్టోబర్=01ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గారిని అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక కలిసి రజకుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం రజక మాట్లాడుతూ రజకులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రజకులకు కేటాయించిన భూములు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయని తెలిపారు. రజకులపై జరుగుతున్న దాడులు,వారి భూముల ఆక్రమణలపై అధికారులు వెంటనే స్పందించి, బాధితులకు తగిన న్యాయం చేయాలని ఆయన జిల్లా కలెక్టర్‌ను కోరారు. రజకుల సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## తాడేపల్లిలో మధుసూదన్ రెడ్డి మంతనాలు

**మధు మిషన్ మొదలు జిల్లా నేతలపై ప్రత్యేక దృష్టి**
**మధు చేతికి కీలక బాధ్యతలు**
**స్థానిక పోరుకు వైఎస్సార్‌సీపీ వ్యూహరచన**
**పార్టీ శ్రేణుల్లో సమన్వయం కోసం కీలక భేటీలు**
**ట్రబుల్ షూటర్’గా మధుకు బాధ్యతలపై చర్చ**



**నంద్యాల అక్టోబర్:01=ప్రజాజ్యోతి** నంద్యాల/ తాడేపల్లి స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీలో రాజకీయ కదలికలు ఊపందుకున్నాయి.నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పీ.పీ.మధుసూదన్ రెడ్డి హుటాహుటిన తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంతో పాటు జిల్లాలోని నాయకులతో సమన్వయం చేసుకునే అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు సమాచారం

**వలసలకు’ చెక్ పెట్టే వ్యూహం**

ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల్లో నాయకుల కదలికలు సహజంగానే ప్రాధాన్యం సంతరించుకుంటాయి.ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు,కార్యకర్తలు ఇతర పార్టీల వైపు వెళ్లకుండా పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంపై అధిష్టానం దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది నంద్యాల కేంద్రంగా రాజకీయ వ్యవహారాల్లో చురుకుగా వ్యవహరిస్తున్న మధుసూదన్ రెడ్డిని జిల్లాలోని ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిపే బాధ్యతల్లోకి తీసుకురావాలన్న ఆలోచనపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం

**సమస్య ఎక్కడున్నా..పరిష్కారం మధు దగ్గరకేనా**

నాయకుల మధ్య విభేదాలు--కార్యకర్తల్లో అసంతృప్తి--స్థానికంగా నెలకొన్న రాజకీయ సమస్యలు--ఎన్నికల సమయంలో టికెట్ల విషయంలో తలెత్తే అసమ్మతి--ఇలా ఏ అంశమైనా ముందుగానే పరిష్కరించాలన్నది పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది ఈ క్రమంలో సమస్యాత్మక నియోజకవర్గాల్లో నాయకులతో మాట్లాడటం,అసంతృప్తులను బుజ్జగించడం, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడం వంటి బాధ్యతలను మధుసూదన్ రెడ్డికి అప్పగించనున్నారన్న ప్రచారం వైఎస్సార్‌సీపీ వర్గాల్లో సాగుతోంది

**తాడేపల్లి పర్యటనతో పెరిగిన ఉత్కంఠ..!!**

మధుసూదన్ రెడ్డి తాడేపల్లి పర్యటన సాధారణ పార్టీ కార్యక్రమమా..?? లేక రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కీలక బాధ్యతల అప్పగింతకు ముందుమాటా..??అన్న చర్చ మొదలైంది.పార్టీ ముఖ్య నేతలతో ఆయన భేటీల అనంతరం జిల్లాలో రాజకీయంగా ఎలాంటి కదలికలు చోటుచేసుకుంటాయన్నది ఆసక్తికరంగా మారింది..!! ఇప్పటికే స్థానిక ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిపై ఆరా తీస్తున్న అధిష్టానం..బలమైన నాయకత్వం, సమన్వయం,అభ్యర్థుల ఎంపిక వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం

**జిల్లాపై ప్రత్యేక ఫోకస్**

కర్నూలు--నంద్యాల రాజకీయ పరిణామాలను వైఎస్సార్‌సీపీ అధిష్టానం నిశితంగా పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఎన్నికల వేళ నాయకుల మధ్య సమన్వయం లోపిస్తే దాని ప్రభావం క్షేత్రస్థాయిలో పడే అవకాశం ఉండటంతో ముందుగానే పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం ఈ నేపథ్యంలోనే మధుసూదన్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అధిష్టానం నమ్మకాన్ని ఆయన ఎంతవరకు నిలబెట్టుకుంటారు..??జిల్లాలో పార్టీ నాయకత్వాన్ని ఏ మేరకు సమన్వయం చేస్తారు..?? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది మొత్తానికి--స్థానిక ఎన్నికల సమరం మొదలయ్యేలోపే తాడేపల్లి నుంచి నంద్యాల వరకు వైఎస్సార్‌సీపీలో రాజకీయ కదలికలు వేగం పుంజుకున్నాయి.మధుసూదన్ రెడ్డి పర్యటనతో జిల్లాలో పార్టీ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేచిందా..?? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది

## నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల పోలూరు=అక్టోబర్ 01ప్రజాజ్యోతి** నంద్యాల మండలం పోలూరు గ్రామంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి..ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు. 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని. ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని.. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అక్టోబర్ 1 వ తేదీన నంద్యాల మండలం పోలూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి హుస్సేన్ బాషా, అలీ అక్బర్ ఖాదర్ బాషా, రాజా రెడ్డి అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ అధికారులు సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలలు తదితరులు పాల్గొన్నారు







## పిల్లల ఆరోగ్యమే దేశ ప్రగతికి పునాది

### టేకులబోరులో సేవా సంకల్ప అభియాన్‌లో ఘనంగా పోషణ మాసోత్సవం





**కూనవరం: అక్టోబర్ 1. ప్రజా జ్యోతి** ప్రధాని జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కూనవరం మండలం టేకులబోరు అంగన్వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో వి.మల్లిక, సూపర్‌వైజర్ ఎ.నయోమి రాణి, క్రెచ్ టీచర్లు, తల్లులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నోముల రామారావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యమే జాతీయ ప్రగతికి పునాది అని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం భవిష్యత్ తరాల ఆరోగ్యానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. పిల్లల్లో ఎదుగుదల లోపం, రక్తహీనత, ఊబకాయం వంటి సమస్యల నివారణకు చిన్న వయస్సు నుంచే సమతుల్య పోషకాహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.గర్భం దాల్చినప్పటి నుంచి తొలి 1,000 రోజులు తల్లి, శిశువు ఆరోగ్యానికి అత్యంత కీలకమని వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మహిళా శక్తి, ఆరోగ్యవంతమైన బాలలతోనే వికసిత్ భారత్ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం గర్భిణీ మహిళకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి, తల్లుల పాదాలను కడిగి పాదసేవ చేశారు. టేకులబోరు అంగన్వాడీ కేంద్రం టీచర్లను శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కరక పవన్, ప్రధాన కార్యదర్శి పాయం వెంకట్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఎస్.సుధారాణి, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, యువమోర్చా నాయకుడు గెద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు పర్యాయపదం పాము సూర్యారావు

**గొల్లప్రోలు ముద్దుబిడ్డకు కదారి తమ్మయ్య నాయుడు ఘన నివాళి**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పాము సూర్యారావు సేవలు మరువలేనివని సీనియర్ జనసేన నాయకుడు కదారి తమ్మయ్య నాయుడు అన్నారు. సోమవారం కన్నుమూసిన పాము సూర్యారావు స్మృతికి గురువారం గొల్లప్రోలులో నిర్వహించిన సంతాప సభలో ఆయన పాల్గొని ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కదారి తమ్మయ్య నాయుడు మాట్లాడుతూ.. పాము సూర్యారావు రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజాసేవకు ఒక సాధనంగా భావించి జీవితాంతం ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు. మితభాషి, మానవతావాది, సేవాతత్పరుడిగా ఆయన గొల్లప్రోలు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.1952లో వార్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పాము సూర్యారావు, అంచెలంచెలుగా ఎదిగి గ్రామ సర్పంచ్‌గా సుదీర్ఘకాలం సేవలందించారని గుర్తుచేశారు. 1958లో విశాల సహకార పరపతి సంఘాన్ని ఏర్పాటు చేసి సుమారు రెండు దశాబ్దాల పాటు అధ్యక్షుడిగా పనిచేయడంతో పాటు, 1964 నుంచి 1988 వరకు 24 సంవత్సరాల పాటు గ్రామ ప్రెసిడెంట్‌గా కొనసాగడం ఆయన ప్రజాదరణకు నిదర్శనమన్నారు.గొల్లప్రోలు అభివృద్ధిలో పాము సూర్యారావు పాత్ర





విశేషమని కదారి తమ్మయ్య నాయుడు అన్నారు. సురక్షిత మంచినీటి పథకం, నూతన పంచాయతీ భవనం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి అనేక ప్రజా అవసరాల కోసం ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. కరువు పరిస్థితుల్లో ప్రజలు ఆకలితో అలమటించకుండా దాతల సహకారంతో జావ, నూకలు సేకరించి వంటలు చేయించి ప్రజలకు అందించిన మానవతా దృక్పథం ఆయన సేవాభావానికి నిదర్శనమన్నారు. 1988లో జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికై, తన నిధులతో గొల్లప్రోలు బాలికల ఉన్నత పాఠశాలతో పాటు తాటిపర్తి, చేబ్రోలు ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటునందించారని గుర్తుచేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, డీసీసీ ఉపాధ్యక్షుడిగా, పీసీసీ సభ్యుడిగా కూడా సేవలందించి రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేశారని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి కూడా పాము సూర్యారావు విశేషంగా కృషి చేశారని కదారి తమ్మయ్య నాయుడు పేర్కొన్నారు. శ్రీరామాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడిగా, అధ్యక్షుడిగా దశాబ్దాల పాటు సేవలందించడంతో పాటు గ్రామంలోని పలు ఆలయాల అభివృద్ధికి విరాళాలు అందించారని తెలిపారు.పాము సూర్యారావు భౌతికంగా దూరమైనప్పటికీ.. ఆయన చేసిన ప్రజాసేవ, నిస్వార్థ జీవితం, మానవతా విలువలు గొల్లప్రోలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కదారి తమ్మయ్య నాయుడు అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం పాము సూర్యారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సూర్యారావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## గొల్లప్రోలులో వైభవంగా ‘అంగన్‌వాడీ ఉత్సవం’ -- టీచర్లు, తల్లిదండ్రులకు ఘన సత్కారం

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు గాంధీ నగరం సమీపంలో ఉన్న మలిరెడ్డి వెంకటరాజు పాఠశాల ఆవరణలోని 13, 14 నంబర్ అంగన్‌వాడీ కేంద్రాలలో ‘అంగన్‌వాడీ ఉత్సవం’ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని చేపట్టిన ‘సేవాసంకల్ప్ అభియాన్’ కార్యక్రమంలో భాగంగా, అలాగే ఆయన 25 సంవత్సరాల పాలనా కాలం మరియు నెల రోజుల పాటు జరిగే ‘పోషన్ మాసోత్సవాల’ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పసిపిల్లల సమగ్ర వికాసానికి, గర్భిణులు మరియు బాలింతలకు సరైన పోషకాహారం అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని ఆయన కొనియాడారు. సమాజంలో చిన్నారులను ఎంతో ప్రేమతో, ఓపికతో లాలిస్తూ బాధ్యతాయుతంగా సేవలు అందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది కృషి ఎనలేనిదని పేర్కొంటూ, ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయా కేంద్రాలలో నిరంతరం శ్రమిస్తూ, నిబద్ధతతో సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను మరియు చిన్నారుల తల్లిదండ్రులను బీజేపీ



నాయకులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులతో పాటు బీజేపీ జిల్లా నాయకులు మలిరెడ్డి నారాయణరావు, పోసిన సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చీపూరి భాస్కరరావు, ఉపాధ్యక్షుడు మేడసాని కామరాజు, కిసాన్ మోర్చా నాయకులు బోడకుర్తి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ప్రతి కల నెరవేరాలన్నదే పవన్ కళ్యాణ్ ఆకాంక్ష

**పిఠాపురం నియోజకవర్గంలో**

**రూ.1,500 కోట్లతో అభివృద్ధి పనులు**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** పేదవాడి ప్రతి కల నెరవేరాలన్నదే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ ఆకాంక్ష అని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో నిర్వహించిన 'పేదల సేవలో 2.0' కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సాయి ప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో, జ్యోతుల శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో గ్రామ ప్రజలకు తడి, పొడి చెత్త సేకరణ కోసం రూ.1.50 లక్షల విలువైన డస్ట్‌బిన్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో సుమారు రూ.1,500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. సి





ఎస్ ఆర్, పి 4 కార్యక్రమాల్లో భాగంగా రూ.9 కోట్లతో సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధిపై విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై విమర్శలు చేసే ముందు వైఎస్సార్‌సీపీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తుమ్మల రామస్వామి బాబు సూచించారు. 26 పేజీల నివేదికలో పొందుపరిచిన అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1,500 కోట్ల నిధులు విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాడా ఏపీడీ సభ్యురాలు వసంత మాధవి, ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్, జ్యోతుల శ్రీనివాస్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరిగేరి గ్రామంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమం

:-కౌతాళం ఎంపీడీవో స్వర్ణలత,ఏఓ వీరభద్రయ్యతో కలిసి సంయుక్తంగా పాల్గొన్న గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు రామలింగ,యస్.బసవరాజు



**కౌతాళం,అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఎరిగేరి గ్రామంలో గురువారం రోజున పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు నేరుగా లబ్ధిదారుల గడప వద్దకే వెళ్లి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ సొమ్మును అందజేశారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఒకటో తేదీనే అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవప్రదంగా పింఛన్ అందిస్తూ నిజమైన ప్రజా సంక్షేమాన్ని చేకూరుస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య,టిడిపి కౌతాళం మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు సారథ్యంలో ఎరిగేరి గ్రామ అభివృద్ధికి,పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలని భారీ ట్రాక్టర్ ర్యాలీ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యానికి సంఘీభావంగా బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు సంఘీభావంగా ర్యాలీ చేపట్టారు. రాయలసీమలో ఉద్యాన పంటలను ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, ఆధునిక సాగు విధానాలను అందుబాటులోకి తీసుకురావడం వంటి చర్యలకు రైతులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, మార్కెట్ యార్డు చైర్మన్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా బన్నీ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

ఎన్నికల్లో గొడవలకు దూరంగా ఉండాలి..

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

సీఐ రవిశంకర్ రెడ్డి, ఎస్సై దిలీప్ కుమార్ గురజాల

నెరనికిలో అవగాహన కార్యక్రమం



**హోళగుంద, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్** – రాబోయే దసరా బన్నీ ఉత్సవాలు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నెరనికి గ్రామంలో పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బన్నీ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు వెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని పోలీసులు సూచించారు. పండుగ వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా, పార్టీలకు అతీతంగా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు సహకరించాలని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచిస్తూ, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళలపై ఎలాంటి నేరాలకు పాల్పడరాదని, మహిళలను గౌరవించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల, పోలీసు సిబ్బంది, వి ఆర్ ఓ లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఆర్పీఎఫ్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం

--స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ భారత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించిన అధికారులు.

--పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యమన్న మాజీ ఎంపీటీసీ.



**మోతిగూడెం ప్రజాజ్యోతి అక్టోబర్ 01 :** పోలవరం జిల్లా డొంకరాయి గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని సీఆర్పీఎఫ్ 42వ బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు. గత వారం రోజులుగా గ్రామంలోని వివిధ కూడళ్లలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సీఆర్పీఎఫ్ 42వ బెటాలియన్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ ఆధ్వర్యంలో, సివిల్ పోలీస్ ఎస్‌హెచ్‌ఓ చరణ్ నాయక్, సిబ్బంది సహకారంతో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ కరకా వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సీఆర్పీఎఫ్ సిబ్బందితో కలిసి స్థానిక ప్రజలు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని పోస్టాఫీసు, బస్‌షెల్టర్ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కరకా వెంకటరమణ మాట్లాడుతూ.. స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ భారత్ కార్యక్రమాలపై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తే గ్రామాల రూపురేఖలు మారుతాయని అన్నారు. పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. డొంకరాయి ప్రాంతంలో సీఆర్పీఎఫ్ 42వ బెటాలియన్ సిబ్బంది అనేక సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, నిత్యం ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు చేపడుతూ వారి మన్ననలు పొందుతున్నారని వెంకటరమణ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ బలగాలు, వివిధ వర్గాలకు చెందిన స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సెల్ టవర్ కోసం స్మశాన వాటిక చదును పనులను అడ్డుకున్న గ్రామస్థులు

దళితుల స్మశాన స్థలాన్ని ఎలా కేటాయిస్తారు?

గతంలో డంపింగ్ యార్డ్‌కు ఇచ్చాం.. ఇప్పుడూ మాపైనేనా?

ప్రత్యామ్నాయ స్థలం చూడాలంటూ ఎటపాక మండలం నందిగామలో ఆందోళన



**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని నంది గామ గ్రామ పంచాయతీలో సెల్ టవర్ నిర్మాణ పనులు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. దళితులు ఏళ్ల తరబడి స్మశాన వాటికగా వినియోగిస్తున్న స్థలంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు కోసం జేసీబీతో భూమిని చదును చేస్తుండగా స్థానిక గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. గ్రామంలోని దళితుల స్మశాన వాటిక స్థలాన్ని ఇప్పటికే పలు అవసరాల కోసం కుదించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చెత్త డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసమే కొంత భాగాన్ని వదులుకున్నామని, ఇప్పుడు మిగిలిన స్థలాన్ని కూడా సెల్ టవర్ నిర్మాణానికి కేటాయించడం ఎంతవరకు న్యాయమని అధికారులను నిలదీశారు. తమ పూర్వీకుల నుంచి అంత్యక్రియలు నిర్వహిస్తున్న పవిత్ర స్థలాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గ్రామ అవసరాలకు సెల్ టవర్ నిర్మాణం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ, పేదల స్మశాన వాటికను బలిపెట్టడం సరికాదని వారు స్పష్టం చేశారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకుని టవర్ నిర్మాణానికి గ్రామంలోని ఇతర ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, అప్పటివరకు ఇక్కడ ఎలాంటి పనులు కొనసాగించడానికి వీల్లేదని గ్రామస్థులు తేల్చిచెప్పారు.

## పేదల సేవలో 2.0 కార్యక్రమం విజయవంతం



**గోపవరం అక్టోబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్..........** బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారి ఆధ్వర్యంలో, బద్వేల్ డివిజన్ ఆర్డీఓ గారి సూచనల మేరకు గురువారం బద్వేల్ మండలం లక్ష్మీపాలెం గ్రామపంచాయతీలో "పేదల సేవలో 2.0" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న. సూర్యనారాయణ రెడ్డి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేదల సేవలో 2.0 కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు, వినతులు మరియు అవసరాలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల వారీగా నమోదు చేసి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, "ప్రజల వద్దకే అధికారులు వచ్చి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే పేదల సేవలో 2.0 కార్యక్రమం ప్రధాన లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సమన్వయంతో పనిచేస్తాం అని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, ఉపాధి హామీ, డ్వాక్రా, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, వ్యవసాయం, వైద్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అందించిన వినతులను అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల వద్దకే పాలన ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం అనే ఉద్దేశంతో పేదల సేవలో 2.0 కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఋణా, బద్వేల్ డివిజన్, మున్సిపల్ కమిషనర్, బద్వేల్, అధికారి, మండల వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారులు, మెడికల్ ఆఫీసర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, పంచాయతీరాజ్,ఎలక్ట్రికల్ తదితర శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగు

--రూ.6 లక్షల వ్యయంతో అలంకరణ.

--దొడ్డ కొండబాబు,దేవి శారద దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.

--ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ రాజారావు ముఖ్య అతిథిగా హాజరు.



**మోతిగూడెం ప్రజాజ్యోతి అక్టోబర్ 01 :** మోతుగూడెం పంచాయతీ పరిధిలోని పొల్లూరు గ్రామంలో కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభానికి గురువారం ఇత్తడి తొడుగు అలంకరించారు. ఇటీవల ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించిన నేపథ్యంలో సుమారు రూ.6 లక్షల విలువైన ఇత్తడి తొడుగును ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ధ్వజస్తంభానికి అలంకరించారు. ధ్వజస్తంభ దాత దొడ్డ కొండ బాబు, దేవి శారద దంపతులు ముందుగా కలశ పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఇత్తడి తొడుగును ధ్వజస్తంభానికి అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ రాజారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ బాలకృష్ణ, చిన్న కామేశ్వరరావు, డీఈటీ వరప్రసాద్, ఎస్సీఓ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ సభ్యులు కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## మన పెద్దమట్టపల్లిలో సమావేశం!..

శనివారంమాజీఎమ్మెల్యే నాగులపల్లిధనలక్ష్మి,వస్తున్నారు!..

వై.కా.పా మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు!..



**వరరామచంద్రాపురం,అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రతీ వై.కా.పా, కార్యకర్త ప్రజాప్రతినిధులను, గెలిపించే దిశగా ఎన్నికల పోరుకు సన్నద్ధం కావాలని వై.కా.పా కన్వీనర్, మాది రెడ్డి సత్తిబాబు, పిలుపు నిచ్చారు. గురువారం పెద్దమట్ట పల్లి, పంచాయతీలో, ఎం.పి.టి.సి,బంధం విజయలక్ష్మి, అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శనివారం మాజీ శాసన సభ్యురాలు నాగుల పల్లి ధనలక్ష్మి, పెద్ద మట్ట పల్లిలో, జరిగే సమావేశానికి హాజరు కానున్నారని, ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని కోరారు. స్థానిక ఎన్నికలపై పెద్ద మట్టపల్లిలో జరిగే సమావేశానికి వస్తున్నారని, ఉమ్మిడివరం గ్రామంలో కూడా అత్యవసర సమావేశం నిర్వహించామని, వై.కా.పా, ఎన్నికల నిర్వహణ పై 11 పంచాయతీల ముఖ్య నాయకులు, కార్యకర్తలుతో శనివారం, మధ్యాన్నం 2 గంటలకు సమావేశంఏర్పాటు చేయనున్నట్టు, పేర్కొన్నారు. తదనంతరం పార్టీ గుర్తించిన వారికీ ఐ.డి,కార్డులు మాజీ శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, చేతులమీదుగా ఇస్తార నివారన్నారు. ఈ సమావేశానికి, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు 11 పంచాయతీ ల కాయకర్తలు ,మండలనాయకులు హాజరు కావాలని కేడర్ కి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, (బాలు) ఆర్టీఐ విభాగంజిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, వైస్ మండల ప్రసిడెంట్ వడ్డనపు రాజారావు, మండల జనరల్ సెక్రెటరీ మోడెమ్ నరేష్, మండల కమిటీ మెంబర్, మడకంకన్నారావు,కారం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## కొండిబ గ్రామంలో పింఛన్ల అందజేసిన మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నారాజి దయానిధి.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి** సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. కొండిబపంచాయితీ. కొండిబ గ్రామంలో గురువారం నాడు పింఛన్ల పంపిణీ నిర్వహణ కార్యక్రమం జరగగా వృద్ధాప్య పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నారాజిదయానిధి మహిళలకు.వితంతువులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకుడు మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం సక్రమంగా జరగలేదని ఎప్పుడు పింఛన్లు పంపిణీ చేస్తారో నని వృద్ధ మహిళలు ఎదురుచూస్తూ ఉండే వారిని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వృద్ధులు. వితంతువులు. వికలాంగులు సంతోషంగా ప్రతినెలా ఒకటవ తేదీన పింఛన్లు అందుకుంటున్నారని అన్నారు.

## దీర్ఘకాలిక రోగులకు ఆయుర్వేదం అద్భుతంగా పని చేస్తుంది!..

**ప్రాచీన వైద్యవిధానాల్లో ప్రముఖమైనది!..**

**ప్రముఖ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ స్వర్ణలత!..**



**వరరామచంద్రాపురం,అక్టోబర్1(ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆయుర్వేదం ప్రాచీన వైద్యవిధానాల్లో ప్రముఖమైందని రేఖపల్లి, ప్రభుత్వం ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ స్వర్ణలత, వివరించారు. గురువారం వరరామచంద్రా పురం, సచివాలయంలో, ఉచిత ఆయుర్వేద శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రోగులను పరీక్షించి మందులు ఇచ్చారు. దగ్గు, దీర్ఘకాలిక వ్యాధులకు ఔషధాలు అందించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు డాక్టర్ స్వర్ణలత, మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తరువాత చికిత్స చేయడమేకాకుండా,ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వైద్య సేవలు అందిస్తామని వివరించారు. ప్రకృతి సిద్ధమైన ఔషధాలతో శరీర,మానసిక ఆరోగ్యానికి సమతుల్యంగా ఉంచేందుకు ఆయుర్వేదం ఎంతో దోహాధపడు తుందని స్పష్టంచేశారు.మండలంలోని ప్రతీఒక్కరూ ఆయుర్వేద విశిష్టత తెలుసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఆయుర్వేద వైద్యంపై నమ్మకం కలిగి ఉంటే అద్భుతాలు జరుగుతాయని వివరించారు. ఆయుర్వేదం దీర్ఘకాలిక రోగాలపై అద్భుతంగా పనిచేస్తుందని తెలిపారు.ఈ ఆయుర్వేద మెడికల్ క్యాంపులో సిబ్బంది, రోగులు, తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.



**పోడూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 1.** ఆచంట నియోజక వర్గం పరిధిలోని పెనుమంట్ర మండలం ఓడూరు, భట్లమగుటూరు గ్రామాల్లో గురువారం నిర్వహించిన "పేదల సేవలో" ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆచంట శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్,పితానిసత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలుపై స్థానికులతో చర్చించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని శ్రీ పితాని సత్యనారాయణ సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడివరం లో పల్లె పండుగ 3.0 కార్యక్రమం!..



**వరరామచంద్రాపురం, అక్టోబర్1 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** పల్లెపండుగ ,3.0, గ్రామీణ ప్రాంతాల్లో, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన సదుపాయాల కల్పన లక్ష్యంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావాలని, కూటమి నాయకులు బొర్ర నరేశ్ కుమార్, ములకాల సాయికృష్ణ, సూచించారు. గురువారం, ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టామని వివరించారు. బెన్ఫిషర్ అందేల ముత్యాల రెడ్డి,మేకల చావడి నిర్మాణానికి శంఖుస్థాపన చేశామని తెలిపారు.సుమారు ఈ మేకల దొడ్డి చావడి కోసం రెండు లక్షల రూపాయల జీరాంజీ పథకం ఆధ్వర్యంలో మేకల షెడ్ ఉచితంగా నిర్మాణం చేయడం జరుగుతుందని సూచించారు. ఆశక్తి ఉన్న రైతులు జీరాంజీ డిపార్ట్మెంట్ వారిని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో సీ.సీ రోడ్లు, బీ.టీ రోడ్లు,డ్రైనేజీలు,పశువుల షెడ్లు,వ్యవసాయ చెరువులు, ఇతర మౌలిక వసతుల పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు.పల్లె పండుగ 3.0 కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.11,085 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయన్నారు. పంచాయతీ రాజ్ శాఖ పనితీరుకు సంబంధించి జాతీయ స్థాయిలో మొదటి స్థానానికి చేరిందన్న నివేదికలు కూడా వెలువడ్డాయని,వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏ.పి.వో, రెడ్డి బాబు,మండల యూత్ ప్రెసిడెంట్ పెదపెట్ల పవన్ కళ్యాణ్,స్థానిక పంచాయతీ డెవలప్మెంట్ అధికారి దుర్గాప్రసాద్,వీ.బీ.గ్రామ్ జీ,సిబ్బంది,జె.ఈ,వెంకటేశ్వరరావు, టెక్నీకల్ అసిస్టెంట్స్ సుగ్గిరెడ్డి,వర్మశేఖర్,మోహన్, శంకర్,చిన్నప్పరెడ్డి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉత్సవంలో అంగన్వాడీ టీచర్లకు సత్కారం.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 1. పోడూరులోని** చంద్రరాజూ చెరువు అంగన్వాడి సెంటర్లో గురువారం జరిగిన అంగన్వాడీ ఉత్సవాలలో కూటమి నాయకులు పోడూరులోని అంగన్వాడీ కేంద్రాలలో సేవలందిస్తున్న 10మంది అంగన్వాడీ టీచర్లను సత్కరించారు. సిడిపిఓ సిహెచ్. ఇందిరపర్వవేక్షణలో జరిగిన అంగన్వాడి ఉత్సవం పోషణ మహా కార్యక్రమం శ్రీశీ సూపర్వైజర్ హసీనా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి తెలియపరిచారు ఈ కార్యక్రమను ఉద్దేశించి ప్రతి గర్భిణి పౌష్టికాహారం తీసుకోవాలని పండంటి బిడ్డని జన్మనివ్వాలని అలాగే అంగన్వాడి సెంటర్ కి వచ్చే పిల్లలు కాన్వెంట్ కి పంపించకుండా 3 నుంచి 6 సంవత్సరం పిల్లలందరిని అంగన్వాడికి పంపించాలని హసీనా కోరారు.ఆటపాటల ద్వారా విద్యాబోధన నేర్చుకోవాలని బాల్య వివాహాల గురించి, బేటి బచావో బేటి పడావో, మిషన్ శక్తి ,ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకాల ను వివరించారు. స్థానిక కూటమి నాయకులు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాసనగర్, సిసిరోడ్లు డ్రైనేజీకు శంకుస్థాపనకోట్ల



**డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్1** నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని గురువారం శ్రీనివాస్ నగర్ టిడిపి నాయకుడుదను ఆధ్వర్యంలో శివాలయం వద్ద రూ.5.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ కాలువలనిర్మాణ పనులకు డోన్ శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిపూజ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూశ్రీనివాస్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ కాలవలు, సీసీ రోడ్లు, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా డోన్ పట్టణంలో అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తున్నామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసి చూపిస్తామని, శ్రీనివాస్ నగర్ లో ప్రతి వీధి నందు రోడ్లు డ్రైనేజీ కాలువలు వేస్తామని పేర్కొన్నారు.స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించిఅభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో, మున్సిపాలిటీ కమిషనర్ నరేష్ రెడ్డి, శ్రీనివాస్ నగర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు,

## వెలగని విద్యుత్ దీపాలు.. చీకట్లో ప్రధాన రహదారి

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు.. ప్రయాణికులు**



**హోళగుంద, అక్టోబర్ 01,ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రంలోని స్థానిక వాల్మీకి సర్కిల్ ప్రధాన రహదారిపై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారే చీకటిమయంగా మారడంతో రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే వాహనదారులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు. వాల్మీకి సర్కిల్ ప్రాంతం ప్రధాన రాకపోకలకు కీలకంగా ఉన్నప్పటికీ విద్యుత్ దీపాలు వెలగకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా రహదారిపై అడ్డంకులు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై అధికారులు, సంబంధిత సిబ్బంది వెంటనే స్పందించి వెలగని విద్యుత్ దీపాలను మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధాన రహదారిపైనే పరిస్థితి ఇలా ఉంటే ప్రజల భద్రతపై అధికారుల పర్యవేక్షణ ఎంతమేరకు ఉందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ దీపాలను వెంటనే పునరుద్ధరించి, రాత్రివేళల్లో ప్రజలకు, ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు..



**హోళగుంద, అక్టోబర్ 01,ప్రజా జ్యోతి న్యూస్** – మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో గురువారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాలను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు.దర్గాకు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా దర్గా నిర్వాహకులు అన్నదాన కార్య క్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా గురువారం సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబన్న దర్గా,సాయి బాబా ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు

## మత్స్యకార కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం

**130 కుటుంబాలకు ఇంటి వద్దకే వెళ్లి 50 కేజీల బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్**



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో తుఫాన్ ప్రభావంతో ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. ఆర్నాబ్ తుఫాన్ కారణంగా సముద్రంలో అలజడి, భారీ వర్షాలతో ఐదు రోజులపాటు వేటకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొన్న మత్స్యకారులకు సహాయం అందించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ స్వయంగా మత్స్యకారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా లారీ పై నుండి ఎమ్మెల్యే బస్తాలు దించుతూ బియ్యం పంపిణీ చేశారు.పట్టణంలోని 18వ వార్డు కంద్రపేట వీధిలో 130 మత్స్యకార కుటుంబాలను గుర్తించి, ఒక్కో కుటుంబానికి 50 కేజీల చొప్పున ఉచితంగా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మత్సకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని , కష్టకాలంలో వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

## మాలికుబాబా కళ్యాణ మండపమునకు భక్తుడు 2,00000 విరాళం



**డోన్ ప్రజా జ్యోతి అక్టోబర్ 1** నంద్యాల జిల్లా డోన్ పట్టణమందు శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి సమీపాన ఉన్న శ్రీ రామచంద్ర మాలిక్ బాబా దేవస్థానం కళ్యాణ మండపం కొరకు భక్తుడు రూ.2 లక్షలవిరాళం మాలిక్ బాబా కమిటీ సభ్యులకు అందజేశారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ మహాయోగి రామచంద్ర మాలిక్ బాబా సంస్థాన్‌లో కళ్యాణ మండపం నిర్మాణానికి భక్తుల నుంచి విశేష సహకారం అందుతోంది. ఇందులో భాగంగా,బాబా భక్తులు టి.సి. రాముడు, (ఎల్ఐసీ ఏజెంట్) అందజేయడం మాకు ఆనందంగా ఉన్నదని ప్రతి ఒక్కరూ బాబా గుడి అభివృద్ధికి నిర్మాణమునకు సహాయ సహకారాలు అందించాలని, తెలిపారు శ్రీ రామచంద్ర మాలిక్ బాబా మహా యోగి వంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు భక్తులు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని డోన్ మాలిక్ బాబా తాత కమిటీ సభ్యులు తెలిపారు,

## ఘనంగా కౌతాళం నందు సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు జన్మదిన వేడుకలు.

**:-కౌతాళం ప్రభుత్వ జూ" కళాశాల నందు క్రీడా కిట్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులు**

**:-సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు, టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్,యువ నాయకులు సతీష్ నాయుడు మరియు మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు**






**కౌతాళం,అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న క్రీడా కిట్ల పంపిణీ చేస్తూ ప్రతి ఒక్క విద్యార్థికి ఒక నైపుణ్యం కలిగి ఉంటుందని,క్రీడలో దేశానికి పేరు తీసుకొస్తూ జన్మనిచ్చిన పల్లెకు మా మండలానికి మీరు చదువుకున్న కళాశాలకు ఖ్యాతిని తీసుకొస్తుందని ప్రస్తుతం ఆసియన్ గేమ్స్ చాలా మంది స్వర్ణ పతకాలు సాధించిన వారి మన రాష్ట్రానికి చెందిన వారే అని వాళ్లను అభినందిస్తూ,స్ఫూర్తిగా తీసుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరు ఇదొక ఆటను అలవర్చుకొని మీ మీ శరీరాకృతిని చక్కగా దిద్దుకొని మానసిక ఉల్లాసనందానికి కృషి చేసుకోవాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలియజేస్తూ,క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పిస్తుందని దీనిని గమనించాలని విద్యా పట్ల ప్రభుత్వం అనేక రకాలైన అభివృద్ధి కార్యక్రమాలకు విద్యా శాఖ మాత్యులు నారాలోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడుతూ, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన వంటకాలను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా కౌతాళం సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు జన్మదిన వేడుకలు కౌతాళం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మీరు ప్రజాజీవితంలో సమాజ శ్రేయస్సు కోసం మీరందిస్తున్న సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం. మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని,భగవంతుడు మీకు మరింత శక్తిని,విజయాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కాంక్షించారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులుసౌద్రి బసవరాజు,కురువ వీరేష్,ముకన్న, పట్టణ అధ్యక్షులు డా.రాజనందు,రైతు సంఘం అధ్యక్షులు గిరి,సుభాన్,రమేశ్,లింగేష్,నభీ,మైభు, నాగరాజు మొదలగు కలశాల అధ్యాపకులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## కలెక్టరేట్ నందు వీఆర్ఏలు శాంతియుత ధర్నా నిర్వహించి కలెక్టర్ కు వినతి



**గుంతకల్లు అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):** అనంతపురం కలెక్టరేట్ వద్ద వీఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లు భారీగా తరలివచ్చి శాంతియుత ధర్నా చేపట్టారు. వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందోళనలో తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ ఓ ఆనందుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతపురం గ్రామ రెవెన్యూ సహాయకులు సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ వీఆర్ఏల జీతాలు పెంచాలని, పే స్కేల్ అమలు చేయాలని, వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే కారుణ్య నియామకాలు చేపట్టాలని, 402 జీవోను రద్దు చేసి వీఆర్ఏలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని వీఆర్ఏ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నాయకులు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఎంఎస్ చైర్మన్లకు ఘన సన్మానం



**బేతంచెర్ల:అక్టోబర్1(ప్రజా జ్యోతి)**బేతంచెర్లమండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన ఎస్ఎంఎస్ కమిటీ చైర్మన్లకు ఘన సన్మానం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మినిగ శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య నూతన ఎస్ఎంఎస్ చైర్మన్లకు దుశ్శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సత్కరించారు.అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. భోజనం నాణ్యత, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉన్నం ఎల్ల నాగయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎస్ఎంఎస్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి. సుధీర్ అంధకుమార్, శివ నాగయ్య, వారల రాముడు , లోడ్డ రామమద్దయ్య ,లొడ్డ శేఖర్ ,పోట్ట శివనారాయణ, అరిగెల రాధాకృష్ణ కొమ్మూరు మహేష్ బోయ రాముడు, అల్లాబకాస్ వల్లంపాడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఎస్ఎంఎస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

**రేపల్లెలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ. అభివృద్ధి పనులపై సీఎం సమీక్ష**



**బాపట్ల అక్టోబరు 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లెలో గురువారం నిర్వహించిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ నగదును అందించారు. కార్యక్రమంలో బాపట్ల ఎంపీ, ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా, రేపల్లె నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి నెలా పింఛన్లను లబ్ధిదారుల వద్దకే చేర్చడం ద్వారా ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా వృద్ధులకు పింఛన్లు అందించడం సంతోషకరమన్నారు.రేపల్లె ప్రాంత అభివృద్ధికి పలు కీలక ప్రాజెక్టులు రానున్నాయని మంత్రి తెలిపారు. వంద పడకల ఆసుపత్రి, ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుతో పాటు నిజాంపట్నం హార్బర్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.జిల్లా అభివృద్ధికి కేంద్రం నుంచి భారీగా నిధులు మంజూరయ్యాయని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వేలు, పర్యాటకం, ఆక్వా రంగాలకు సంబంధించిన పలు ప్రాజెక్టులు జిల్లాలో అమలు కానున్నాయని చెప్పారు. మచిలీపట్నం--బాపట్ల నూతన రైల్వే లైన్, అమరావతి, గుంటూరు, నిజాంపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే, అద్దంకి యాక్సెస్ కంట్రోల్ కారిడార్ తదితర ప్రాజెక్టులు జిల్లాకు మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి. తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించినట్లు చెప్పారు.కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, సర్వ సీఈవో కరుణ, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డీఆర్వో లవన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులకు న్యాయం చేయకుంటే గేట్లు బద్దలు కొడతాం!

**పోలవరం ప్రాజెక్టుపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు హెచ్చరిక**

**పరిహారం, పునరావాసం పూర్తయ్యాకే ప్రాజెక్టు ప్రారంభించాలి పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్**

**కాంటూర్ల పేరుతో విభజన వద్దు ఒకే దఫాలో సంపూర్ణ పరిహారం ఇవ్వాలి**

**18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.10 లక్షలు**









ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):రాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి అత్యంత దుర్మార్గమని సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. నిర్వాసిత కుటుంబాలకు న్యాయబద్ధమైన పరిహారం, సంపూర్ణ పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టును ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బాధితులకు మొండిచేయి చూపి ప్రాజెక్టును ప్రారంభిస్తామంటే ఊరుకునేది లేదని, అవసరమైతే గేట్లు బద్దలు కొట్టయినా నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. పోలవరం నిర్వాసితుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరశీల మోటార్ సైకిల్ యాత్ర గురువారం ఎటపాక మండలంలోని కన్నాయిగూడెంలో అశేష జనవాహిని నడుమ కదంతొక్కింది. మర్లపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభలో వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**పోరాట ఫలితమే 16 ముంపు గ్రామాల గుర్తింపు**

ప్రాజెక్టు నిర్మాణ వేగంపై చూపుతున్న శ్రద్ధను నిర్వాసితుల జీవితాల సంరక్షణపై ప్రభుత్వాలు చూపడం లేదని శ్రీనివాసరావు విమర్శించారు. ముంపు ప్రాంతాల నిర్ధారణే అశాస్త్రీయంగా, అస్తవ్యస్తంగా సాగిందన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుకేక మహా పాదయాత్ర, అధికారులతో సాగించిన పోరాటాల ఫలితంగానే గతంలో 16 గ్రామాలను ముంపు జాబితాలో చేర్చడం సాధ్యమైందన్నారు. ఇది ఎర్రజెండా సాధించిన విజయమని పేర్కొన్నారు.

**కాంటూర్ల పేరుతో విభజన వద్దు**

41.15, 45 కాంటూరు లెక్కల పేరుతో నిర్వాసితులను విభజించడం సరికాదని ఆయన అన్నారు. 45 కాంటూరు పరిధిలోని గ్రామాలు సైతం చిన్నపాటి వరదలకే జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయని తెలిపారు. సాంకేతిక నిబంధనల పేరుతో కొర్రీలు పెట్టకుండా వరద ముప్పు ఉన్న గ్రామాలన్నింటికీ ఒకే దఫాలో సంపూర్ణ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

**18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ**

గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడ, మగ బిడ్డను ప్రత్యేక కుటుంబంగా పరిగణించి రూ.10 లక్షల పరిహారంతో పాటు పునరావాస ప్యాకేజీ అందించాలని డిమాండ్ చేశారు. 2006 కటాఫ్ తేదీని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని స్పష్టం చేశారు.

**వన్‌టైమ్ సెటిల్మెంట్ పేరుతో మోసం చేయొద్దు**

వన్‌టైమ్ సెటిల్మెంట్ పేరుతో ప్రభుత్వం వేస్తున్న వలలో నిర్వాసితులు పడొద్దని ఆయన సూచించారు. సంపూర్ణ పరిహారం అందే వరకు గ్రామాలు ఖాళీ చేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

**రాళ్లభూములతో నిర్వాసితులను దగా చేయొద్దు**

రైతుల నుంచి సారవంతమైన భూములను సేకరించి, పునరావాస ప్రాంతాల్లో రాళ్లు, రప్పలతో కూడిన పనికిరాని భూములను కేటాయించడం క్షమించరాని నేరమని శ్రీనివాసరావు అన్నారు. పదేళ్లు గడిచినా పునరావాస కాలనీల్లో కనీస మౌలిక వసతులు పూర్తికాకపోవడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమన్నారు.

**డిసెంబర్‌లోగా జీవో నెం.3పై నిర్ణయం తీసుకోవాలి**

ఉద్యోగ నియామకాల్లో స్థానిక గిరిజనులకు 100 శాతం రిజర్వేషన్ కల్పించే జీవో నెం.3పై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని డిసెంబర్‌లోగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీ అమలు చేయకపోతే గిరిజన యువతతో ఉద్యమ శంఖారావం పూరిస్తామని హెచ్చరించారు.

**1/70 చట్టాన్ని బలహీనపరిస్తే సహించం**

ఏజెన్సీ ప్రాంతాల హక్కులను కాపాడే 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన ప్రభుత్వం, దానిని రద్దు చేయాలంటూ కొందరు అధికార పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. గిరిజనుల ఓట్లతో గెలిచి వారి రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాస్తారా? అని ప్రశ్నించారు.

**పోరాటాలతోనే సమస్యల పరిష్కారం: కె. లోకనాథం**

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. లోకనాథం మాట్లాడుతూ భూసేకరణ చట్టం-2013 ప్రకారం నిర్వాసితులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే ప్రభుత్వాలు నిర్వాసితులను మరింత అథఃపాతాళానికి నెట్టివేస్తున్నాయని విమర్శించారు. నిర్వాసితుల గొంతుకగా నిలిచి రాజీలేని పోరాటాలు చేస్తున్న పార్టీ సీపీఎం మాత్రమేనని అన్నారు.

**ఉత్సాహంగా సాగిన బైక్ ర్యాలీ**

అనంతరం వి. శ్రీనివాసరావు ఎర్రజెండా ఊపి మోటార్ సైకిల్ యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. కన్నాయిగూడెం నుంచి ప్రారంభమైన యాత్ర చింతలగూడెం, ఎటపాక, గుండాల కాలనీ, గోళ్లగట్ట, పాండురంగాపురం మీదుగా నెల్లిపాక వరకు భారీ నినాదాల మధ్య ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు, లోతా రామారావు, పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పాయం సీతారామయ్య, పులి సంతోష్, వి.ఆర్.పురం మాజీ ఎంపీపీ కారం లక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎంబీ నర్సారెడ్డి, కారం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**రాజుపేట వద్ద నేతల ఘన స్వాగతం**

యాత్ర ఎటపాక సరిహద్దులోని రాజుపేటకు చేరుకోగానే తెలంగాణ ప్రాంత సీపీఎం శ్రేణులు బాణసంచా కాల్చి, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికాయి. పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన కోసం సాగుతున్న బైక్ యాత్ర జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు బండారు శరత్, సున్నం గంగ, వెంకటరామారావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# యువ క్రికెటర్లను గుర్తించడమే లక్ష్యం

**: ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి**

**గుంతకల్‌లో ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణ విజయవంతం**

**ట్రయల్స్‌కు హాజరైన 151 మంది క్రీడాకారులు**





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు గుంతకల్, సెప్టెంబర్ 30:** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో దాగున్న ప్రతిభావంతులైన యువ క్రికెటర్లను వెలికితీయడమే లక్ష్యంగా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (=ఋ) పనిచేస్తోందని ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం గుంతకల్ పట్టణంలోని రైల్వే మైదానంలో ఆర్‌డిటి ఆధ్వర్యంలో అండర్-15, అండర్-18 విభాగాల ఆటగాళ్లకు గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణ (రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఎంపికలకు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 151 మంది యువ క్రీడాకారులు ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. గుంతకల్ మొదటి నుంచీ క్రికెట్ రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతున్న కేంద్రమని కొనియాడారు. జిల్లాలో ఎంతోమంది ప్రతిభావంతులైన యువ క్రికెటర్లు ఉన్నారని, వారిని చిన్న వయసులోనే గుర్తించి అనంతపురంలోని ఆర్‌డిటి అకాడమీలో ప్రత్యేక అంతర్జాతీయ స్థాయి శిక్షకులచే ఉత్తమ శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. తద్వారా వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రికెటర్లుగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు.ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాలో 10 కేంద్రాల ద్వారా ఈ ప్రతిభాన్వేషణ పూర్తి చేశామని, గుంతకల్‌లో ఇంత భారీ సంఖ్యలో క్రీడాకారులు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఆయన ఉత్సాహం వ్యక్తం చేశారు. గుంతకల్ నుండి గతంలో రాణించిన గులాం, శశావలి, దాదా ఖలందర్, కామిల్, షోయబ్, సలీం మాలిక్ వంటి సీనియర్ ఆటగాళ్లను స్ఫూర్తిగా తీసుకుని యువత క్రికెట్‌లో రాణించాలని పిలుపునిచ్చారు. గుంతకల్‌లో క్రీడల అభివృద్ధికి, ఈ ఎంపికల నిర్వహణకు సహకరించిన రైల్వే విభాగానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఆర్‌డిటి ఉప కేంద్రాలకు వచ్చి క్రమం తప్పకుండా సాధన చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి కోఆర్డినేటర్ కె. ప్రవీణ్, సీనియర్ క్రికెటర్ దాదా ఖలందర్, సెలెక్టర్లు అహ్మద్ రఫీ, నరేంద్ర, విజయ్, ప్రశాంత్ రెడ్డి, ఏసీఏ కోచ్ షోయబ్, ఆర్‌డిటి కోచ్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొని ప్రతిభాన్వేషణను ప్రారంభించారు.

## గాంధీమార్గం అనుసరణీయం

**మహనీయుడి బాటలో నడవాలి**

**యువత చేతిలోనే దేశ భవిత**

**శ్రీ ఆదిత్య పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు**



**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని శ్రీ ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ వెంకట రాజ్యలక్ష్మి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అహింసను ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమానికి గాంధీజీ నాయకత్వం వహించారని పేర్కొన్నారు. గాంధీజీ జీవితం, ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ముఖ్యంగా యువత గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థి దశ నుంచే మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మల్లిక, సంధ్య, శ్రీను, ప్రసన్న, నాగేశ్వరరావు, వరలక్ష్మి, నాగేంద్రమ్మ, జయంతి, వాసవి, వెంకటలక్ష్మి, శివాదేవి, ఇమాన్ని, శిరీష, ఆస్మా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పోడియం కృష్ణ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

**ఎటపాకలో ఘనంగా కీ॥శే॥ పోడియం కృష్ణ స్మారక స్థూపం ఆవిష్కరణ**

**ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు: ఆదివాసీ నేతలు**

**భవిష్యత్ తరాలకు ఆయన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం హాజరైన ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల ఆదివాసీ నాయకులు**

**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలో ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు కీర్తిశేషులు పోడియం కృష్ణ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పలువురు ఆదివాసీ నాయకులు పిలుపునిచ్చారు. ఎటపాక మండల ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోడియం కృష్ణ స్మారక స్థూపాన్ని నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు కణితి శేఖర్, పోడియం రత్నరావు మాట్లాడుతూ.. మండలంలో ఆదివాసీల భూమి, హక్కుల సమస్యలపై కృష్ణ అనేక ఉద్యమాలు నడిపారని గుర్తు చేసుకున్నారు. బిర్సా ముండా కాలనీ, కొమరం భీమ్ కాలనీల ఏర్పాటు ద్వారా నిరుపేద ఆదివాసీ కుటుంబాలకు గూడు కల్పించి అండగా నిలిచారని ప్రశంసించారు. ఎటపాక మండలంలో ఆదివాసీ ఉద్యమాలకు ఆయన పెద్దదిక్కుగా వ్యవహరించారని, ఆయన అకాల మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న పోడియం కృష్ణ పోరాట పటిమ, త్యాగం భవిష్యత్ తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూ ఉండాలనే ఉద్దేశంతోనే ఈ స్మారక స్థూపాన్ని నిర్మించినట్లు తెలిపారు. రాబోయే తరాలు ఆయనను



ఆదర్శంగా తీసుకుని ఆదివాసీల హక్కుల పరిరక్షణకు నడుం బిగించాలని వారు కోరారు.

**తరలివచ్చిన ఉభయ రాష్ట్రాల నాయకులు**

ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కాక లక్ష్మణ్, పూనం వెంకట్రావు, కాకా అర్జున్ దొర, గొంది వెంకటేశ్వర్లు, సవలం వెంకటేష్, తిమ్మ సాయి, కుంజా శ్రీనివాసరావు, సమయం కోటేశ్వరరావు, మీడియం సురేష్, తెల్లం సుబ్బారావు, అక్క రాంబాబు, పాయం దేవి, సోడి బుచ్చిరాజు, పూసం శ్రీను, కాకా రాజు, వాసం రాము, వాసం ధర్మయ్య తదితరులు పాల్గొని స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు.



# కత్తిపూడిలో స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**--హాజరైన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ**

**--ప్రతి మూడు నెలలకు ఒకసారి నియోజకవర్గంలో జాబ్ మేళా**

**--యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం**

**కాకినాడ జిల్లా అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం కత్తిపూడిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం జాబ్ మేళా నిర్వహించారు. కత్తిపూడిలోని శ్రీ సీతారామ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నియోజకవర్గంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 16 కంపెనీలు పాల్గొన్నాయని, దాదాపు 700 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్, బద్ది రామారావు, గాబు కృష్ణమూర్తి, సాదనాల లక్ష్మీబాబు, తుని ఆత్మ జోన్ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండలం జనసేన అధ్యక్ష ఉపాధ్యక్షులు గాబు సుభాష్, తలపంటి బుజ్జి, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబూ...బీసీలను మభ్యపెట్టడానికే 34% రిజర్వేషన్ల జీవోలనా?

**--న్యాయపరమైన అడ్డంకులు తెలిసినా మళ్లీ అదే విధానం ఎందుకు?**

**--కోర్టులో నిలిచేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**

**--వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురామ్**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలను హైకోర్టు కొట్టివేయడం బాధాకరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. గతంలో 34 శాతం బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన అభ్యంతరాలు వచ్చిన విషయం తెలిసినప్పటికీ, వాటిని అధిగమించేలా అవసరమైన చట్టపరమైన, గణాంక ఆధారాలను సిద్ధం చేయకుండా మళ్లీ జీవోలు తీసుకురావడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ 176 తీసుకొచ్చిందని రఘురామ్ గుర్తుచేశారు. న్యాయపరమైన సవాళ్లు ఎదురైనప్పటికీ బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై జీవోలు ఇవ్వడం మాత్రమే కాకుండా, అవి న్యాయస్థానాల్లో నిలిచేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల సమయంలో బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం కాకుండా, వారికి శాశ్వతమైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలు ఓటు బ్యాంకు కాదని, పాలనలో భాగస్వాములని అన్నారు. సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని రఘురామ్ స్పష్టం చేశారు. బీసీలను 'బ్యాక్‌వర్డ్ క్లాసెస్'గా మాత్రమే కాకుండా సమాజానికి వెన్నెముకగా గుర్తించి వారి సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు.

# తూము రాజేష్‌కు పాత్రికేయుల ఘన నివాళి

**సంఘాలకు అతీతంగా కదిలివచ్చిన విలేకరులు, ప్రజాప్రతినిధులు**

**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** ఇటీవల ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన పాత్రికేయుడు తూము రాజేష్‌కు సంఘాలకు అతీతంగా వివిధ మండలాల పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. తోటపల్లి గ్రామంలో మెడికల్ షాప్ నిర్వహిస్తూనే, 'ప్రజావేదిక' దినపత్రిక పార్ట్‌టైమ్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న రాజేష్ ఇటీవల దైవ దర్శనానికి వెళ్లి గోదావరి నదిలో ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన విషయం విదితమే. గురువారం ఎటపాక మండలంలోని తోటపల్లి గ్రామంలో నిర్వహించిన రాజేష్ పెద్దకర్మ కార్యక్రమానికి పలువురు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సమాజానికి, జర్నలిజం రంగానికి అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో పాటు ఎటపాక, భద్రాచలం



చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం మండలాలకు చెందిన మెడికల్ షాపుల యజమానులు, గ్రామీణ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో ఏపీడబ్ల్యూజే ఎఫ్ డివిజన్ కార్యదర్శి ఎస్.కె. ఇబ్రహీం, ఎటపాక ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఏసుపాక రాంబాబు (సూర్య దినపత్రిక), గౌరవ అధ్యక్షులు కడియాల వెంకట్ (ఉదయ అక్షరం), సహాయ కార్యదర్శి కాకాని ప్రవీణ్ (మెట్రో టీవీ), ప్రెస్ క్లబ్ సభ్యులు పాణి రాజు (గళం న్యూస్), బుడిపిటి నాగార్జున (పల్లెజ్యోతి) తదితరులు ఉన్నారు.

# అశ్రునయనాల మధ్య రాజేష్‌కు ఘన నివాళి

**గోదావరి ప్రమాదంలో మృతిచెందిన యువ పాత్రికేయుడి సంస్మరణ సభ**

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పాత్రికేయులు, ప్రముఖులు**



**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** తోటపల్లి గ్రామానికి చెందిన యువ పాత్రికేయుడు తూము రాజేష్ సంస్మరణ సభ గురువారం ఆయన స్వగృహంలో తీవ్ర విషాద వాతావరణంలో జరిగింది. ఇటీవల గోదావరి నదిలో జరిగిన ప్రమాదంలో గల్లంతై రాజేష్ అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆయన మృతితో తోటపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. రాజేష్‌ను స్మరించుకుంటూ నిర్వహించిన సంస్మరణ సభకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మెడికల్ షాప్ యూనియన్ ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, తోటి పాత్రికేయులు, గ్రామీణ వైద్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే రాజేష్‌ను కోల్పోవడం కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయ వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావాన్ని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో చూపిన చొరవను, సమాజ హితం కోసం చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. రాజేష్‌తో తమకున్న ఆత్మీయ అనుబంధాన్ని నెమరువేసుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. అకాల మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న రాజేష్ కుటుంబానికి ఈ కష్టకాలంలో తామంతా అండగా ఉంటామని, కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటామని పలువురు హామీ ఇచ్చారు. రాజేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, మెడికల్ షాప్ యూనియన్ ప్రతినిధులు, గ్రామీణ వైద్యులు, పాత్రికేయ మిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ సజావుగా



**బేతంచెర్ల: అక్టోబర్1(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగింది. గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఎంపీడీవో ఎం. ఫజల్ రహిమాన్, డిప్యూటీ ఎంపీడీవో బి. మల్లికార్జున, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి దాసరి సుధీర్ నందకుమార్, శివ నాగయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫజల్ రహిమాన్, ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్ల పంపిణీ తీరును పరిశీలించారు. లబ్ధిదారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పింఛన్లు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పర్వత

**--వేలంకలో స్వర్గీయ ఎరికిరెడ్డి నాగమణి చిత్రపటానికి పలువురు నివాళులు..**

**--పలువురు నాయకులు కుటుంబ సభ్యులకు పరామర్శ..**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఎరికిరెడ్డి నాగమణి కుటుంబ సభ్యులను, వారి అల్లుడు జర్నలిస్ట్ సుబ్బు తుమ్మలను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ముందుగా నాగమణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్, కిర్లంపూడి తాజా మాజీ ఎంపీపీ తోట రవి, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్, చదరం చంటిబాబు, జగ్గంపేట ఏఎంసీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు, కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, చిల్లంగి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్, నాయకులు దాసరి రమేష్, అడబాల శ్రీను, ఉమ్మితి వెంకటరమణ, యల్లపు శివ, ప్రైమ్ 9 టీవీ రిపోర్టర్ ప్రతి శ్రీనివాసరావు (వాసు), ఆర్ టీవీ రిపోర్టర్ బూతుకూరి బాలకృష్ణ (బాలు)తో పాటు పలువురు జర్నలిస్టులు, పలువురు నాయకులు, ఎరికిరెడ్డి కుటుంబం సభ్యులు నాగమణి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బలపాల్లపల్లిలో గ్యార్మీ విందుకు కోట్ల సుజాతమ్మ హాజరు



**బేతంచర్ల:అక్టోబర్1(ప్రజా జ్యోతి)** మండలంలోని బలపాల్లపల్లి గ్రామంలో పొలూరు రాఘవ రెడ్డి ఆహ్వానం మేరకు నిర్వహించిన గ్యార్మీ విందు కార్యక్రమానికి డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు, గ్రామస్థులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భరోసా ఇచ్చే చేతులు - ఆప్యాయత చూపే మనసు

**వికలాంగ లబ్ధిదారుడి పక్కనే కూర్చొని ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందించిన ఎమ్మెల్యే నరేంద్రవర్మ**



**బాపట్ల అక్టోబరు 1 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ. పిట్టలవాని పాలెం మండలం రెడ్లపాలెంలో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఓ వికలాంగ లబ్ధిదారుడి వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లారు. అతని పక్కనే కింద కూర్చొని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం పింఛన్ నగదును అతని చేతికి అందించారు. ప్రజాప్రతినిధిగా తన హోదాను పక్కనపెట్టి లబ్ధిదారుడి వద్దకు వెళ్లి పలకరించిన ఎమ్మెల్యే తీరు అక్కడి వారిని ఆకట్టుకుంది. సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు పందరబోయిన మురళి, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల పోలీసుల పనితీరుపై ముఖ్యమంత్రి ప్రశంసలు




**బాపట్ల అక్టోబరు 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**మహిళల భద్రత, గంజాయి,డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో బాపట్ల జిల్లా పోలీసులు చేపడుతున్న చర్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. రేపల్లెలో 'పేదల సేవలో' కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి. జిల్లా పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన 'ఆపరేషన్ త్రిశూల్'ను పరిశీలించి, ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్‌తో పోలీసుల పనితీరుపై చర్చించారు. మహిళలపై నేరాల నియం త్రణలో జిల్లా పోలీసులు రాష్ట్ర సగటు కంటే 2.99 శాతం, గంజాయి రవాణా,విక్రయాల నియంత్రణలో 2.27 శాతం మెరుగైన ఫలితాలు సాధించారని ముఖ్యమంత్రి తెలిపారు.

**గంజాయిపై త్రిశూల్**

ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా 661 ఈగిల్ క్లబ్‌ల ద్వారా 5,334 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 19 కేసుల్లో 287 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోగా, 1,467 మంది పాత నేరస్థులపై నిఘా కొనసాగుతోంది. 7,012 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశారు.

**మహిళల భద్రతకు ప్రాధాన్యం**

శక్తి బృందాల ఆధ్వర్యంలో 3,649 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 1,35,475 మంది మహిళలు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా ప్రచారం చేశారు. పోలీసుల చర్యలతో మహిళలపై నేరాలు 22.55 శాతం, అత్యాచార కేసులు 25 శాతం, పోక్సో కేసులు 50 శాతం తగ్గాయి.

**రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి**

శిరోరక్ష, ప్రాణరక్ష కార్యక్రమంతో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఏప్రిల్ నుంచి ద్విచక్ర వాహనదారుల మరణాలు 12 శాతం తగ్గాయి. ఎన్‌హెచ్,16, ఎన్‌హెచ్, 216పై ఆరు స్క్వాడ్లతో 5,470 కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రమాదాలు 30 శాతం తగ్గాయి. మరణాలు 24.52 శాతం, క్షతగాత్రులు 48.88 శాతం తగ్గినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి. ప్రజల భద్రతకు ఇదే స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా సేవలందించాలని సూచించారు.

# చంద్రబాబు నాయుడు ప్రజా నాయకుడు





**తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్**

**:-ప్రజా శ్రేయస్సే చంద్రబాబు నాయుడుకు ముఖ్యం..**

**నిరంతరం ప్రజల గురించి ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు ..**

**పెన్షన్ లు పంపిణీ చేసిన అడివప్ప గౌడ్ మరియు తెలుగు తమ్ముళ్లు....**

**కౌతాళం,అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో గురువారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని పెన్షన్ లబ్ధిదారులకు అందజేశామని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక దీక్షతో ముందుకు వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనతోనే రాష్ట్ర ప్రజానీకం చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజా శ్రేయస్సే చంద్రబాబు నాయుడుకు ముఖ్యమని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజానీకం కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.నిరంతరం ప్రజల గురించి ఆలోచించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు.ప్రజల పక్షపాతి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అనంతరం అడివప్ప గౌడ్ చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆది బసవరాజు గౌడ, బసవరాజ్ గౌడ, మారెన్న, మారేష్ మరియు తెలుగు తమ్ముళ్లు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పెన్షన్ దారులకు పాల్గొన్నారు.

# ఎరిగేరి గ్రామంలో చెత్త నుండి సంపాద తయారీ పై అధికారులకు శిక్షణ కార్యక్రమం







**కౌతాళం అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఎరిగేరి గ్రామంలో గురువారం రోజున ఎస్డబ్ల్యూపిసి నందు విలేజ్ ఎక్స్పోర్ట్ విజిట్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో అందరూ పిడిఓలు అన్ని గ్రామాల హరిత రాయబారులు హాజరవ్వగా ఎరిగేరి గ్రామం ఎస్డబ్ల్యూపిసి సెంటర్ నందు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి డిపిఆర్సి నుంచి నాగరాజు హాజరై చెత్త నుండి సంపద తయారీ మరియు వర్మీ తయారీ విధానం గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో మరియు పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచ డానికి ప్రభుత్వం,స్థానిక పంచాయతీలు 'చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల' నిర్వహణను వేగవంతం చేస్తున్నాయి.ప్రజల నుంచి సేకరించే తడి చెత్తను వృధాగా పారేయకుండా,దాని నుండి అధిక డిమాండ్ ఉన్న వర్మీ కంపోస్ట్ (వానపాముల ఎరువు) తయారు చేస్తూ పంచాయతీలు ఆదాయాన్ని గడిస్తున్నాయి.ఇటీవలి నివేదికల ప్రకారం దేశవ్యాప్తంగా 'స్వచ్ఛ భారత్ మిషన్' కింద వంటింటి వ్యర్థాలను, వ్యవసాయ వ్యర్థాలను విలువైన సేంద్రియ ఎరువులుగా మారుస్తూ గ్రామాల స్వయం సమృద్ధికి అధికారులు నిర్వహిస్తున్నారు. చెత్త నుండి సంపద – సేకరణ విధానం తడి,పొడి చెత్త వర్గీకరణ నివాసాల నుండి సేకరించే చెత్తను తడి చెత్త (కూరగాయల తొక్కలు,మిగిలిన ఆహారం పండ్ల వ్యర్థాలు) మరియు పొడి చెత్త (ప్లాస్టిక్, కాగితం, గాజు) గా వేరు చేస్తారు.వ్యర్థాల ప్రాసెసింగ్ పొడి చెత్తను రీసైక్లింగ్ యూనిట్లకు పంపగా, తడి చెత్తను పూర్తిగా వర్మీ కంపోస్ట్ (సేంద్రియ ఎరువు) తయారీకి ఉపయోగిస్తారు. వర్మీ కంపోస్ట్ (వానపాముల ఎరువు) తయారీ విధానం వానపాముల సహాయంతో సేంద్రియ వ్యర్థాలను కుళ్ళింపజేసి మొక్కలకు అవసరమైన పోషకాలతో కూడిన ఎరువుగా మార్చడాన్నే వర్మీ కంపోస్టింగ్ అంటారు. భూసార రక్షణ ఈ ఎరువు వాడకం వల్ల రసాయన ఎరువుల ఖర్చు 50 శాతం వరకు తగ్గుతుంది, భూమిలో తేమను పట్టి ఉంచే సామర్థ్యం పెరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శిలు యోగేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత 'కే. మహాదేవ'కు ఘన సన్మానం







**కౌతాళం, అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కౌతాళం ఎంపీపీ కేఎస్ పాఠశాల కన్నడ ఎస్జీటీ ఉపాధ్యాయులు కే. మహాదేవకు మండల స్థాయిలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎంఈఓ 1 రామాంజనేయులు, ఎంఈఓ 2 శోభారాణి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు మరియు ఏపీడీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీత మహాదేవను వారు శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ అభినందన సభను పురస్కరించుకుని కే. మహాదేవ తన ఉదారతను చాటుకున్నారు. ఎంఈఓ కార్యాలయ అవసరాల కోసం ఆయన ఒక శ్యాంకో ఎంపీ ప్లేయర్ స్పీకర్‌ను విరాళంగా అందజేశారు. ఎంఈఓలు రామాంజనేయులు, శోభారాణి, ప్రధానోపాధ్యాయులు మరియు మండల ఉపాధ్యాయుల సమక్షంలో ఈ స్పీకర్‌ను ఆయన సంతోషంగా కార్యాలయ సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా కే. మహాదేవ మాట్లాడుతూ.. తనకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మండల స్థాయిలో ఇంతటి ఘన సన్మానాన్ని ఏర్పాటు చేసి, తనను అభినందించి నందుకు ఎంఈఓలకు,తోటి ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**బాపట్లలో ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు**



**బాపట్ల అక్టోబరు 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వయోవృద్ధుల హక్కులు, రక్షణ, గౌరవాన్ని కాపాడడంతో పాటు వారికి భద్రమైన జీవితం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి సూర్యకుమారి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బాపట్ల మండలం వెదుళ్లపల్లిలోని బధిరుల డిగ్రీ కళాశాలలో రాష్ట్రస్థాయి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యకుమారి మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. వృద్ధులకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.వేడుకల్లో భాగంగా స్వర్ణ గ్రామ, వార్డు శాఖ సహకారంతో వృద్ధుల గుర్తింపు కార్డుల నమోదు కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. సీనియర్ సిటిజన్ కార్డులను ఉచితంగా పంపిణీ చేశారు. అవసరమైన వృద్ధులకు నడక పరికరాలను అందించడంతో పాటు వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేశారు.బాపట్ల బధిరుల డిగ్రీ కళాశాల రాష్ట్రస్థాయిలో విద్యాపరంగా అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్, బోధనా సిబ్బందిని సూర్యకుమారి సత్కరించారు. సీనియర్ సిటిజన్స్ సంఘాల ద్వారా వృద్ధులకు సేవలందిస్తున్న పలువురిని సన్మానించి అభినందించారు.

## పాతపేటకు కొత్త మార్గం

**రూ.89 లక్షలతో మైనర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ**



**డోన్ :అక్టోబర్1(ప్రజా జ్యోతి)**డోన్ పట్టణ అభివృద్ధిలో భాగంగా బేతంచర్ల రోడ్డు శివాలయం సమీపం నుంచి పాతపేటకు అనుసంధానంగా రూ.89 లక్షల వ్యయంతో నిర్మించనున్న మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బేతంచర్ల రోడ్డు నుంచి పాతపేటకు నేరుగా రాకపోకలు సాగించేలా వంతెన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. బ్రిడ్జి అందుబాటులోకి వస్తే పట్టణంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు పాతపేటలోని మాలిక్‌బాబా గుడికి వెళ్లే ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పహరీ గోడ లేక.. చెట్లే రక్షణ





**చిప్పగిరి, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రిపోర్టర్ వీరేష్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణకు పహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. పాఠశాల చుట్టూ రక్షణ గోడ లేకపోవడంతో ఆవరణలోకి పశువులు, ఇతరులు సులభంగా ప్రవేశించే పరిస్థితి నెలకొంది. దీంతో పాఠశాల ప్రాంగణానికి రక్షణగా గోడలు ఉండాల్సిన చోట చెట్లే అడ్డుగా నిలుస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు చెబుతున్నారు. పాఠశాల ఆవరణకు పహరీ గోడ నిర్మిస్తే విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.ఇదిలా ఉండగా పాఠశాలకు నేమ్ బోర్డు కూడా లేకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పాఠశాల పేరు, వివరాలు తెలిపే బోర్డు లేకపోవడంతో బయట నుంచి వచ్చే వారికి ఇది పాఠశాల ప్రాంగణమా అనే సందేహం కలుగుతోంది. ప్రభుత్వ పాఠశాలలకు కనీస మౌలిక వసతుల్లో భాగంగా పహరీ గోడ, నేమ్ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు.విద్యార్థుల భద్రత, పాఠశాల ఆస్తుల పరిరక్షణ దృష్ట్యా సంబంధిత అధికారులు స్పందించి పహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవడంతో పాటు వెంటనే నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా ఈ సమస్యను ప్రాధాన్యంతో పరిష్కరించాలని కోరుతున్నారు.

# నిబద్ధత కలిగిన అధికారి శుభం నోక్వాల్

**ఎటపాక మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**
**రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా బదిలీ.. ఘనంగా వీడ్కోలు**
**చింతూరు నూతన పీఓ, సబ్ కలెక్టర్‌గా నరేంద్ర పడాల్ బాధ్యతల స్వీకరణ**





**ఎటపాక, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా శుభం నోక్వాల్ అందించిన సేవలు ప్రశంసనీయమని ఎటపాక మండల మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు కొనియాడారు. సాధారణ బదిలీల్లో భాగంగా రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్తున్న ఐఏఎస్ అధికారి శుభం నోక్వాల్‌కు గురువారం చింతూరు ఐటీడీఏ ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా దొంతు మంగేశ్వరరావు శుభం నోక్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించిన క్లిష్ట సమయాల్లో శుభం నోక్వాల్ చూపిన తెగువ, సమయస్ఫూర్తి, ప్రజలకు అందుబాటులో ఉంటూ చేసిన సేవలు విలీన మండలాల ప్రజల మన్ననలు పొందాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పనిచేసిన అధికారి బదిలీ కావడం ఈ ప్రాంతానికి కొంత లోటేనని పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ ఉద్యోగాల్లో బదిలీలు సహజమని, కొత్త బాధ్యతల్లోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా చింతూరు నూతన ఐటీడీఏ పీఓ, సబ్ కలెక్టర్‌గా 2024 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి చిట్టపులి నరేంద్ర పడాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన నూతన పిఓను ఎటపాక మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఐటీడీఏ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛంతో పాటు భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామివారి ప్రసాదాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎటపాక మండలంలో నెలకొన్న పలు సమస్యలను పిఓ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. దీనిపై నూతన సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు దొంతు మంగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు గడేసుల రంజిత్ కుమార్, కూనవరం మాజీ ఎంపీపీ పోడియం అప్పారావు, కాటిబోయిన మోహన్ రావుతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రావులపాలెం శ్రీ సత్యసాయి సేవా సంస్థలో ఉచిత వైద్య శిబిరం,131 మందికి వైద్య పరీక్షలు,ఉచితంగా మందుల పంపిణీ

**రావులపాలెం, అక్టోబర్ 1(ప్రజాజ్యోతి):**పరిపూర్ణ మహావతార్ భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో రావులపాలెంలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి నెల మొదటి గురువారం నిర్వహించే ఈ సేవా కార్యక్రమంలో హోమియోపతి, గుండె, షుగర్, గ్యాస్ట్రిక్‌తో పాటు వివిధ సాధారణ వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అమలాపురంలోని శ్రీ హోమియో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగులాపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమియోపతి వైద్య సేవలు అందించారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రావులపాలెం భవానీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం. భీమారెడ్డి, ప్రముఖ లాప్రోస్కోపిక్ వైద్య నిపుణులు, అలాగే కొత్తపేట శ్రీరామా నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ సత్యవరపు విశ్వనాథ్ గుండె, మధుమేహం, గ్యాస్ట్రిక్, సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

**వైద్య శిబిరంలో సేవల వివరాలు**

శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మొత్తం 131 మందికి వైద్య సేవలు అందించారు.

- హోమియోపతి ఓపీ: 67 మంది
- కార్డియాలజీ, డయాబెటిస్ ఓపీ: 64 మంది
- ఈసీజీ పరీక్షలు: 16 మంది
- బీపీ, షుగర్ పరీక్షలు: 64 మంది





వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల పురుష సేవాదళ్ సభ్యులు కొవ్వూరి వివేకానంద రెడ్డి, నడింపల్లి రామకృష్ణంరాజు, సిద్ధిరెడ్డి రామకృష్ణ, వెలగల హరినారాయణ రెడ్డి, సత్తి సత్యనారాయణ రెడ్డి తదితరులు సేవలందించారు. అలాగే మహిళా సేవాదళ్ సభ్యులు సత్తి సూర్యావతి, కోనాల కుష్మిత, సత్తి గౌరి, సత్తి అచ్చియమ్మ, ధనలక్ష్మి, పడాల మణి తదితరులు వైద్య శిబిరంలో పాల్గొని సేవా కార్యక్రమాలను సమన్వయం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా శ్రీ సత్యసాయి సేవా సంస్థ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు.

# రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శన, బండలగుడు పోటీలు మరియు కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి

**గోనెగండ్ల, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి):** మండలంలో శ్రీ శ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి మహోత్సవాల సందర్భంగా గోనెగండ్ల ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శన, బండలగుడు పోటీలను, అలాగే బీవీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, జెడ్పిహెచ్ పాఠశాల మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు ఎమ్మెల్యే, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ చంద్రశేఖర్ , ఏఎంసీ చైర్మన్ కురువ మల్లయ్య , టీడీపీ మండల యువ నాయకులు స్వయంగా కబడ్డీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రాంత యువతకు మంచి అవకాశాలను అందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి మహోత్సవం సందర్భంగా గోనెగండ్ల ప్రజలకు, భక్తులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, తెలుగు యువత నాయకులు, స్థానిక నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ టీడీపీ మాజీ ఎంపీపీ శంకరయ్య

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కోటేకల్ గ్రామంలో టీడీపీ మాజీ ఎంపీపీ శంకరయ్య ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఇంటి వద్దకే పెన్షన్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తోందన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పెన్షన్ కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే నగదు అందించడం వల్ల వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ టీడీపీ అధ్యక్షుడు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## చిప్పగిరి మండలం లో పప్పు సెనగ విత్తనాలు పంపిణీ



**చిప్పగిరి, అక్టోబర్, 1(ప్రజాజ్యోతి న్యూస్)** రిపోర్టర్ వీరేష్ చిప్పగిరి మండలం లో రబీ సీజన్ గాను 35% రాయతీపై పప్పు శెనగ విత్తనాలు పంపిణీ మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్, ఏ డి ఏ చెంగల్ రాయుడు, తెలుగుదేశం పార్టీ మాజీ జెడ్పిటిసి. ఏరూరు మీనాక్షి నాయుడు, పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు, అగ్రికల్చర్ ఏవో మాట్లాడుతూ మండలానికి 2500 కింటాలు వస్తాయని కింటాల ధర 9000 కాగా, ప్రభుత్వం 3150 రాయితీ ఇస్తుందని, రైతులు 5850 చెల్లించి పొందవచ్చని ఒక ఎకరం భూమి కి 20 కేజీల బస్తాలు రెండు వస్తాయని తెలిపారు, రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో , క్లస్టర్ ప్రభాకర్, ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తోవి గ్రామంలో ఎన్టిఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం





**కౌతాళం, అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బందితో పాటు ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శంకర్,సొసైటీ డైరెక్టర్ సోమనాథ్, లక్ష్మన్న, గ్రామ నాయకులు గణేష్, నారాయణ, ఆదోని వీరేష్,తలారి రామయ్య,యువ నాయకులు విజయ్, వీరేంద్ర,బ్లడ్ బసవరాజు మరియు జనసేన యువ నాయకులు,సుమిత్ర,తిక్కయ్య పాల్గొన్నారు.

## ఉరుకుంద గ్రామంలో పింఛన్లు అందజేసిన మహాదేవ నాయుడు,సైకిల్ షాప్ నరసింహులు



**కౌతాళం,అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో గురువారం రోజున పింఛన్ల పంపిణీ నిర్వహణ కార్యక్రమం జరగగా వృద్ధాప్య పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు మహిళలకు,వితంతువులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వృద్ధులు, వితంతువులు, వికలాంగులు సంతోషంగా ప్రతినెలా ఒకటవ తేదీన పింఛన్లు అందుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,గ్రామ టిడిపి నాయకులు మహాదేవ నాయుడు సైకిల్ షాప్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**గోనెగండ్ల, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని చావడి వద్ద నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరించారు. ఎంపీడీఓ, ఏపీఓ, వ్యవసాయ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు తమ కార్యకలాపాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆటో డ్రైవర్ సేవలో, నేతన్న నేస్తం తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరించారు. అలాగే పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) వంటి పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు. స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపారాలకు రుణ సదుపాయాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిజ్ఞ చేయించారు. అంగన్‌వాడీ ఉత్సవ్‌లో భాగంగా తల్లులు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీఓ, వ్యవసాయ, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ - మండల అధ్యక్షులు కాసిం వలి



**నందవరం, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు కాసిం వలి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఇంటి వద్దకే పెన్షన్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తోందన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పెన్షన్ కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దకే నగదు అందించడం వల్ల వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ యువ నాయకులు బడేసా వలి,టీడీపీ అధ్యక్షులు , బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలి మండలంలో పల్లె పండుగ 3.0.. రూ.20 లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**(ప్రజాజ్యోతి న్యూస్): అక్టోబర్ 1 ప్యాపిలి** మండలంలోని హుస్సేనాపురం గ్రామంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారు భూమిపూజ చేశారు.గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. డి.రంగాపురం గ్రామంలో. రూ. 10 లక్షల సిసి రోడ్డు, భూమిపూజ జక్కసానిగుంట్ల గ్రామంలో.రూ. 10 లక్షల సిసి రోడ్డు భూమిపూజ నల్లమేకలపల్లె గ్రామంలో.రూ. 15 లక్షల సిసి రోడ్డు భూమిపూజ రాచవండ్లపల్లె గ్రామంలో. రూ. 10. లక్షల సిసి రోడ్డు భూమిపూజ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెద్దలు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలి



**బుట్టాయగూడెం అక్టోబర్ 01(ప్రజాజ్యోతి):-** ప్రభుత్వం అంగన్వాడి ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని పోలవరం మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ జారం చాందిని పిలుపునిచ్చారు.రెడ్డి గణపవరం సెక్టార్ పరిధిలోని కర్రెడ్లగూడెం అంగన్వాడి సెంటర్లో గురువారం అంగన్వాడీ ఉత్సవం కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా అంగన్వాడీ లబ్ధిదారులు 24 మంది అంగన్వాడి టీచర్స్ కి వారు అంగన్వాడీ సెంటర్ నుండి అందించే సేవలకు గాను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధికార ప్రతినిధి,ఎఎంసి డైరెక్టర్ జారం చాందిని,సిడిపిఓ యువి పద్మావతి,సూపెర్వైజర్ ఝూన్సీ హాజరయ్యి మాట్లాడారు.ఈ కార్యక్రమ నిర్వహణకు గుత్తుల సురేష్, గుజ్జు రామారావు,కె రమేష్,ఎస్ కె ముస్తఫా,టి రమేష్ సహాయ సహకారాలు అందించినట్లు సూపర్వైజర్ ఝూన్సీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎంఎస్కె అంగన్వాడీ టీచర్స్,రెడ్డి గణపవరం,అంతర్వేదిగూడెం,కోర్సవారిగూడెం పంచాయతీల నుండి లబ్ధిదారులు హాజయ్యారు.

## బిన్--బ్యాగ్ విధానంపై ప్రజలకు అవగాహన




**బేతంచెర్ల:అక్టోబర్1(ప్రజా జ్యోతి)** మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామపంచాయతీలో బిన్–బ్యాగ్ విధానంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం. ఫాజుల్ రహిమాన్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం బిన్ –బ్యాగ్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. తడి, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేయడం వల్ల చెత్త సేకరణ సులభంగా జరుగుతుందని, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచవచ్చని చెప్పారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రజలు పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బి. మల్లికార్జున, శ్రీ మద్దిలేటి స్వామి చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**గోనెగండ్ల, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి ):** శ్రీ శ్రీ శ్రీ ఆది చింతలముని నల్లారెడ్డి స్వామి దశమి మహోత్సవం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వరరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతాంగానికి మంచి పంటలు పండాలని, నియోజకవర్గం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. భక్తులందరికీ శ్రీ నల్లారెడ్డి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్ కురువ మల్లయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రుల పందిరి రాట మహోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు**

**జువ్విన వీర్రాజు, రాఘవమ్మ దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమం..**



**కాకినాడ జిల్లా అక్టోబర్ 01(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్తిపాడులో దేవీ నవరాత్రి మహోత్సవాల పందిరి రాట కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వైసీపీ 3వ వార్డు మాజీ కౌన్సిలర్ జువ్విన వీర్రాజు–వీర రాఘవమ్మ దంపతుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా పందిరి రాట వేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తార. నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పందిరి రాట మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# చంద్రబాబు నాడు కేసులతో అడ్డుకున్నారు...

**నేడు చెల్లని జీవోలతో బీసీల హక్కులను కాలరాస్తున్నారు!**

**కోర్టులో నిలబడేలా రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి చంద్రబాబుకు లేదు**

**జీవోలు జారీ చేసి ప్రచారం చేసుకోవడం.. కోర్టుల్లో న్యాయపరమైన చిక్కులు రావడం.. నిందను ఇతరులపై నెట్టడం ఇదేనా బీసీలపై ప్రేమ?**

**బీసీల హక్కులతో రాజకీయాలు చేయడం మానుకోవాలి**

**వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్**

**రాయచోటి అక్టోబర్ 01 ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని గొప్పగా ప్రచారం చేసుకున్న చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 105, 1065పై న్యాయపరమైన ప్రశ్నలు తలెత్తడం బీసీ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోందని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్ అన్నారు.

బీసీలకు న్యాయం చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగబద్ధంగా, న్యాయపరంగా నిలబడే విధంగా రిజర్వేషన్లను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలోనూ స్థానిక సంస్థల రిజర్వేషన్లపై న్యాయపరమైన వివాదాలు తలెత్తిన విషయం తెలిసినప్పటికీ, అదే తరహాలో మళ్లీ జీవోలు జారీ చేయడం ఎందుకని ప్రశ్నించారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జారీ చేసిన జీవోలు 105, 1065పై హైకోర్టులో దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా ప్రభుత్వం ఆ రిజర్వేషన్లకు ఆధారమైన గణాంకాలు, నివేదికలు, చట్టపరమైన ప్రాతిపదికను సమర్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.రిజర్వేషన్లు ఇవ్వాలంటే ముందుగా చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేయాలి. అవసరమైన గణాంకాలను సమగ్రంగా సిద్ధం చేయాలి. న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు తీసుకోవాలి. ఇవేవీ చేయకుండా జీవోలు ఇచ్చి ప్రచారం చేసుకోవడం వల్ల చివరకు నష్టపోయేది బీసీలే అని శిబ్యాల విజయభాస్కర్ అన్నారు.

**చంద్రబాబుకు బీసీ సమాజం తరఫున 10 ప్రశ్నలు**

1. రిజర్వేషన్లపై గతంలో సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇచ్చిన తీర్పులు తెలిసి కూడా 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలు జారీ చేసే ముందు పూర్తి న్యాయపరమైన పరిశీలన ఎందుకు చేయలేదు?
2. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉపయోగించిన గణాంకాలు, నివేదికలు, న్యాయపరమైన ఆధారాలను ప్రజలకు ఎందుకు పూర్తిగా వెల్లడించలేదు?
3. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పుడు, ఆ నివేదికపై తుది నిర్ణయం తీసుకోకముందే దాని ఆధారంగా జీవోలు ఎలా జారీ చేశారనే ప్రశ్నకు సమాధానం ఏమిటి? ఈ అంశంపైనే హైకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.
4. బీసీలకు నిజంగా రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఉంటే అవి కోర్టులో నిలబడేలా బలమైన చట్టపరమైన రక్షణతో ఎందుకు ముందుకు వెళ్లలేదు?
5. జీవోలు జారీ చేసిన సమయంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించామని విస్తృతంగా ప్రచారం చేసుకున్న ప్రభుత్వం, ఇప్పుడు వాటిపై న్యాయపరమైన అభ్యంతరాలు వ్యక్తమైనప్పుడు బీసీలకు పూర్తి వివరాలతో సమాధానం చెప్పాలి కదా?
6. మేం రిజర్వేషన్లు ఇచ్చాం.. ఎవరో కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు" అంటూ భవిష్యత్తులో నిందను ఇతరులపై నెట్టే ప్రయత్నం చేయడం కాకుండా, జీవోలు ఎందుకు న్యాయపరమైన ప్రశ్నలను ఎదుర్కొంటున్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలి.
7. గతంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయపరమైన వివాదాలు తలెత్తిన విషయం తెలిసినప్పటికీ, అదే తరహా సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయి?
8. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో రిజర్వేషన్ల అంశం న్యాయ వివాదాలకు దారితీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా?
9. జీవోలు జారీ చేయడానికి ముందు తీసుకున్న న్యాయ సలహాలు, అధికారుల అభిప్రాయాలు, గణాంకాల ఆధారాలను ప్రజల ముందు ఉంచే ధైర్యం ప్రభుత్వానికి ఉందా?
10. బీసీలకు న్యాయపరంగా నిలబడే రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చేపట్టబోయే తదుపరి చర్యలు ఏమిటో, వాటికి కాలపరిమితి ఏమిటో చంద్రబాబు స్పష్టం చేయాలి.

**వైఎస్సార్‌సీపీ హయాంలో సామాజిక న్యాయానికి పెద్దపీట**



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చామని శిబ్యాల విజయభాస్కర్ తెలిపారు.11 మంది బీసీలకు మంత్రి పదవులు, ఇద్దరికి ఉప ముఖ్యమంత్రి పదవులు, 11 రాజ్యసభ స్థానాల్లో నాలుగు స్థానాలు, 13 జెడ్పీ చైర్మన్ పదవుల్లో ఆరు, 13 మేయర్ పదవుల్లో తొమ్మిది బీసీలకు కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదని ఆయన పేర్కొన్నారు.అలాగే 636 ఎంపీపీ పదవుల్లో 239, 84 మున్సిపల్ చైర్మన్ పదవుల్లో 44, 196 ఏఎంసీ చైర్మన్ పదవుల్లో 76 పదవులను బీసీలకు ఇచ్చి సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపించామని అన్నారు.చట్టసభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలన్న అంశంపై పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు, బీసీ కులగణనపై అసెంబ్లీలో తీర్మానం వంటి చర్యలను వైఎస్సార్‌సీపీ చేపట్టిందని తెలిపారు.బీసీలకు కాగితపు హామీలు కాదు.. చట్టబద్ధమైన హక్కులు కావాలి బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో రాజకీయ ప్రచారం కంటే చట్టపరమైన పటిష్టత ముఖ్యమని శిబ్యాల విజయభాస్కర్ అన్నారు.బీసీలకు ఎవరి మొసలి కన్నీళ్లు అవసరం లేదు. కోర్టులో నిలబడని కాగితపు జీవోలు అవసరం లేదు. రాజ్యాంగబద్ధంగా నిలిచే రిజర్వేషన్లు కావాలి. రాజకీయ ప్రాతినిధ్యం కావాలి. విద్య, ఉద్యోగాలు, సంక్షేమం, ఆర్థిక సాధికారత కావాలి. బీసీల హక్కులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా, వారి హక్కులకు శాశ్వత చట్టపరమైన రక్షణ కల్పించాలి అని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, రిజర్వేషన్లకు ఆధారమైన గణాంకాలు, చట్టపరమైన ప్రక్రియ, న్యాయపరమైన రక్షణపై సమగ్ర వివరాలను ప్రజల ముందుంచాలని శిబ్యాల విజయభాస్కర్ కోరారు.బీసీల రిజర్వేషన్లు రాజకీయ నినాదం కాకూడదుబీసీల హక్కులు రాజకీయ పావుగామారకూడదు

బీసీలకు కోర్టులో నిలిచే చట్టబద్ధమైన రిజర్వేషన్లే కావాలని విజయ భాస్కర్ ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పురం హరినాథ్, పురం శ్రీరాములు, పలువురు పాల్గొన్నారు

## ఈ నెల 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**

పొందూరు సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కేవీ మరమ్మత్తులు కారణంగా సబ్ స్టేషన్ లో ఈ నెల 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ పైడి సుధీర్ తెలిపారు.ఈ మేరకు పొందూరు టౌన్ ఫీడెర్ దేవరావలస, కొంచాడ, కృష్ణాపురం ఫీడర్లలో లైన్ కు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగింపు ఇతర అత్యవసర మరమ్మత్తు పనుల చేయుటకు ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. సబ్ స్టేషన్ పరిధిలో గల పొందూరు టౌన్ కొంచాడ లక్ష్మిపేట జోగన్నపేట ఏరుకులపేట బోట్లపేట తండ్యాం మాల్కాం రాపాక ఇల్లయ్యగారిపేట కోటిపల్లి మజ్జిలిపేట వి.ఆర్ గూడెం వావిలిపల్లిపేట, కృష్ణాపురం ఆనందపురం దవళ పేట, సంత ఉరిటి ,కొంచాడ ఇండస్ట్రియల్ సర్వీసెస్ అగ్రికల్చర్ సర్వీసెస్ కి 3 తేదీ శనివారం నాడు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపాయి. ఈ విషయాన్ని ఆయా గ్రామాల ప్రజలు గమనించి తమకు సహకరించాలని కోరారు.

## మత్స్యకార కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే కూన రవికుమార్

**- 130 కుటుంబాలకు ఇంటి వద్దకే వెళ్లి 50 కేజీల బియ్యం పంపిణీ**



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో తుఫాన్ ప్రభావంతో ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. ఆర్నాబ్ తుఫాన్ కారణంగా సముద్రంలో అలజడి, భారీ వర్షాలతో ఐదు రోజులపాటు వేటకు వెళ్లలేక ఇబ్బందులు ఎదుర్కొన్న మత్స్యకారులకు సహాయం అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ స్వయంగా మత్స్యకారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా లారీ పై నుండి ఎమ్మెల్యే బస్తాలు దించుతూ బియ్యం పంపిణీ చేశారు.పట్టణంలోని 18వ వార్డు కంద్రపేట వీధిలో 130 మత్స్యకార కుటుంబాలను గుర్తించి, ఒక్కో కుటుంబానికి 50 కేజీల చొప్పున ఉచితంగా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకార కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మత్సకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని , కష్టకాలంలో వారికి అండగా ఉంటామని

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,